ప్రజాశక్తి

మంగళవారం 18 జులై 2023 8 పేజీలు





గుంటూరు పల్నాడు

బారెడు లక్ష్యం.. మూరెడు నిర్మాణం..



- జగనన్నకాలనీల్లో ఇళ్ల నిర్మాణం మందగమనం
- పురోగతిపై అధికారుల ఆపసోపాలు
- ఆర్థిక స్థోమత లేక పూర్తి చేయలేకపోతున్న పేదలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణం లక్ష్యం మేరకు ఎప్పటికి వేగం పుంజుకుంటుందనేది ప్రశ్నార్థకంగా మారింది. జిల్లాలో ఇళ్ల నిర్మాణం నత్తనడకన సాగుతోంది. గతేడాది జిల్లాలో తొలి విడత 66,386 ఇళ్ల నిర్మాణానికి అనుమతివ్వగా 13,341 ఇళ్లను పూర్తి చేసి ఉగాదికి సామూహిక గృహ ప్రవేశాలు చేయాలనే లక్ష్యం నెరవేరలేదు. ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు అతికష్టం మీద పట్టణ ప్రాంతాల్లో 10, 337 పూర్తి చేశారు. ఇంకా మూడు వేల గృహాలు పూర్తి చేయాల్సి ఉండగా ఇవి వివిధ దశలో ఉన్నాయి. మొత్తం గృహాల్లో కేవలం పది వేలు పూర్తి చేయగా ఇంకా 56 వేల ఇళ్లు పూర్తి చేయాల్సి ఉంది.

ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని ప్రభుత్వం అధికారులపై వత్తిడి పెంచుతోంది. జిల్లా కలెక్టర్ ప్రతివారం సమీక్ష చేసి పురోగతిపై అధికారులకు దిశానిర్ధేశం చేస్తున్నారు. లబ్ధిదారులు మాత్రం తమ వద్ద ఆర్థిక స్థోమత లేదని మీరు కట్టి ఇవ్వండి అని సొంతంగా నిర్మాణానికి వెనుకంజ వేస్తున్నారు. నిర్మాణ వ్యయం పెరగడంతో రూ.లక్షా 80 వేలతో ఇల్లు పూర్తి చేయడం అసాధ్యమని లబ్ధిదారులు చెబుతున్నారు.

ఇళ్లనిర్మాణం లబ్ధిదారులకు ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు ప్రత్యేకంగా రూ.35 వేలు రుణంగా ఏర్పాటు చేసినా నిర్మాణానికి సరిపోవడం లేదన్న వాదన విన్పిస్తుంది. దాదాపు ఏడాది కాలంగా యంత్రాంగం మొత్తం శ్రమిస్తే నిర్మించిన కేవలం 10,337 ఇళ్లు పూర్తి చేయగలిగారు. లే అవుట్‌లలో ఇళ్ళ నిర్మాణాలకు నిర్దేశించిన లక్ష్యాలు అధిగమించేలా ప్రత్యేక అధికారులు, హౌసింగ్, ఇతర శాఖల మండల స్థాయి అధికారులపై అధికారులు వత్తిడి తెస్తున్నారు. అయినా లబ్ధిదారుల నుంచి ఆశించిన స్పందన రాలేదు. లేఅవుట్‌లో లబ్ధిదారుల వారీగా సచివాలయ సిబ్బందితో మ్యాపింగ్ చేసి వత్తిడి పెంచినా పురోగతి తక్కువుగానే ఉంది. కేంద్ర ప్రభుత్వం రూ.లక్షా 59 వేలు ఇస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం రూ.30 వేలు ఇస్తుంది. మొత్తం రూ.2.15 లక్షలతో ఇళ్లపూర్తి కాని పరిస్థితి నెలకొంది. ప్రతి లబ్ధిదారుడు సొంతంగా రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు అదనంగా వెచ్చిస్తే తప్ప ఇళ్లు పూర్తి కాని

▶ 2లో

నియోజకవర్గం	మంజూరు	పూర్తయినవి
గుంటూరు తూర్పు	9619	1316
గుంటూరు పశ్చిమ	12,182	733
ప్రత్తిపాడు	10291	1480
తాడికొండ	5654	1634
మంగళగిరి	3025	1210
పొన్నూరు	7961	1650
తెనాలి	17393	2314



విలేకర్లతో మాట్లాడుతున్న డి.రమాదేవి

నిధులు కేటాయించకుంటే అసెంబ్లీ ముట్టడి

- గుంటూరు ఛానల్ ఉద్యమానికి సిపిఎం సంపూర్ణ మద్దతు
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి
- కన్నెగంటి ఛాయమ్మకు నివాళి

ప్రజాశక్తి - పెదనందిపాడు

గుంటూరు ఛానల్ పర్చూరు వరకు పొడిగించాలని, భూసేకరణకు అవసరమైన నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సాగుతున్న రైతు ఉద్యమాలకు సిపిఎం సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి చెప్పారు. మండలంలోని నాగులపాడులో రైతు సంఘం నాయకులు కన్నెగంటి చంద్రారావు తల్లి కన్నెగంటి చాయమ్మ చిత్రపటానికి రమాదేవి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ గుంటూరు ఛానల్ విస్తరణ కోసం సుదీర్ఘకాలంగా ఉద్యమం నడుస్తోందని. ఐదు మండలాల్లో 50 గ్రామాలకు తాగునీరు, 50 వేల ఎకరాలకు సాగునీరు అందించే ఈ కీలక ప్రాజెక్టుపై ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని అన్నారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ఆధ్వర్యంలో గుంటూరు ఛానల్ సాధన సమితి నాయకులు జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, ఇరిగేషన్ శాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్, గుంటూరు, బాపట్ల జిల్లాల కలెక్టర్లను కలిశారని, సమస్యను వివరించి వినతి పత్రాలు ఇచ్చారని గుర్తు చేశారు. ఛానల్ విస్తరణపై ఈ ప్రాంత ప్రజాప్రతినిధులైన ప్రత్తిపాడు ఎమ్మెల్యే మేకతోటి సుచరిత,

▶ 2లో

ఆశా వర్కర్లపై నిర్బంధం అప్రజాస్వామికం

పేజీ 8

భూముల కోసం ప్రత్యక్ష కార్యాచరణ

- చర్లగుడిపాడులో 300 ఎకరాలను పేదలకివ్వాలి
- హైకోర్టు తీర్పునిచ్చినా స్పందించని అధికారులు
- నేడు ఎమ్మెల్యే, ఎంపీకి విన్నవిస్తాం : భూ పోరాట కమిటీ

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా



సమావేశమైన భూపోరాట కమిటీ

హైకోర్టు తీర్పు తీర్పు మేరకు గురజాల మండలం చర్లగుడిపాడు గ్రామంలోని 300 ఎకరాల ప్రభుత్వ భూమికి లబ్ధిదారులైన దళితులకు వెంటనే పట్టాలిచ్చి భూమి స్వాధీన పరచాలని చర్లగుడిపాడు భూపోరాట కమిటీ డిమాండ్ చేసింది. ఈ అంశంపై 3 నెలలుగా ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరుగుతున్నామని, ఇప్పటికైనా న్యాయం చేయకపోతే ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని హెచ్చరించింది. కమిటీ సమావేశం చర్లగుడిపాడు ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో సోమవారం

▶ 2లో

20న రైతు సంఘాల జిల్లా సదస్సు

పేజీ 8



సభా ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, జెసి తదితరులు

సిఎం పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ పరిశీలన

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని ప్రాంతం కృష్ణాయపాలెంలో ఈ నెల 24న నిర్వహించే బహిరంగ సభలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొననున్నారు. కృష్ణాయపాలెంలో పేదలకు సెంటు స్థలం పంపిణీ చేసిన జగనన్న లే అవుట్‌లో గృహ నిర్మాణాలకు సిఎం శంకుస్థాపన చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలిశర్మ సోమవారం రాత్రి పరిశీలించారు. తాగునీరు, వాహనాల పార్కింగ్, బారికేడ్లు, మరుగుదొడ్లు, పారిశుధ్యం, నిరంతరం విద్యుత్ సరఫరా తదితర అంశాలపై అధికారులకు పలు ఆదేశాలిచ్చారు. కలెక్టర్ వెంట డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ హరిహరనాథ్, డ్వామా పీడీ వేణుగోపాల్, సిఆర్‌డిఎ, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

గంజాయి కేసులో ఏడుగురు అరెస్టు

ప్రజాశక్తి-తెనాలి

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిని ఉపేక్షించేది లేదని డీఎస్పీ బి.జనర్ధానరావు హెచ్చరించారు. స్థానిక త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో గంజాయి కేసులో అరెస్ట్ చేసిన నిందితుల వివరాలను ఆయన వెల్లడించారు. రైల్వే స్టేషన్ వెనుక నున్న గూడ్స్ షెడ్డు వద్ద గంజాయి విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో త్రీటౌన్ సిఐ బి.రమేష్‌బాబు ఆదివారం రాత్రి దాడి చేశారు. అ సమయంలో అక్కడ గంజాయి విక్రయిస్తున్న, గంజాయి సేవిస్తున్న ఏడుగురిని అరెస్ట్ చేశారు. వారిలో పాండురంగపేటకు చెందిన షేక్ నాగుర్ బాబు అలియాస్ నాగూర్, చెంచుపేటకు చెందిన కటికల శ్రీను అలియాస్ బంకు శ్రీను, చంద్రబాబు నాయుడు కాలనీకి చెందిన మన్నూరి ఏడుకొండలు అలియాస్ కిట్టు, షేక్ అబ్దుల్ రెహమాన్ అలియాస్ హన్ను, సింహాద్రి పూర్ణచంద్ అలియాస్ పూర్ణ, షేక్

▶ 2లో



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ బి.జనార్ధనావు



ఎస్‌ఎఫ్‌ఐ సత్తెనపల్లి పట్టణ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-సత్తెనపల్లి

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) సత్తెనపల్లి పట్టణ కమిటీ సమావేశం స్థానిక పుతుంబాక భవన్‌లో సోమవారం నిర్వహించారు. సమావేశానికి పి.సాంబయ్య అధ్యక్షత వహించగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బి.జోసెఫ్, కార్యదర్శిగా డి.అమూల్య, సభ్యులుగా పి.సాంబయ్య, ఎం.ఆకాశ్, సిహెచ్ సత్తిబాబు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అమూల్య మాట్లాడుతూ విద్యా వ్యవస్థపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపుతున్నాయని విమర్శించారు. విద్యారంగానికి చేటుచేసేలా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన విద్యావిధానాన్ని రాష్ట్రంలో అత్యుత్సాహంగా అమలు చేస్తున్నారని, దీనివల్ల అనేక పాఠశాలలు మూతబడ్డాయని చెప్పారు. పాఠశాలలు, తరగతుల విలీనం సరైంది కాదన్నారు. వసతి దీవెన, అమ్మఒడి పథకాల అమలులో విద్యార్థులకు ఎదురవుతున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

తప్పు చేస్తే బహిరంగ క్షమాపణ: టిడిపి

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

ఒక వేళ తాము తప్పు చేస్తే బహిరంగ క్షమాపణ చెప్పేందుకు వెనుకాడమని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ పొన్నూరు పట్టణంలోని రోడ్డు విస్తరణ పను లకు సంబంధించిన వైసిపి నాయకులు కావాలనే తమపై దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. గతంలోనే రోడ్డు విస్తరణ పనులకు సంబంధించి టిడిపి హయాంలో నిధులు మంజూరు చేశాన్నారు.సంగం డెయిరీకి, రాజకీయాలకు సంబంధం లేదని, తనకు సంగం డెయిరీ కానీ, రాజకీయాలు కానీ శాశ్వతం కాదని చెప్పారు.పట్టణాభివృద్ధికి నిధులు తీసుకురావడం చేతకాని ఎమ్మెల్యే కిలారి రోశయ్య తమపై పడి ఏడుస్తున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

బారెడు లక్ష్యం.. మూరెడు నిర్మాణం..

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితి నెలకొంది. ప్రధానంగా నిర్మాణ ఖర్చుల్లో భాగంగా కూలీలకు ఎక్కువగా వెచ్చించాల్సి రావడంతో ఆర్థిక స్తోమత లేని వారు ఇళ్ల నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేసుకోలేకపోతున్నారు. జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనలోనూ తీవ్ర జాప్యం జరుగుతోంది. ప్రధానంగా రహదారులు లేకపోవడంతో జగనన్న కాలనీల్లోకి వెళ్లేందుకు లబ్ధిదారులు ఇబ్బందిపడుతున్నారు. కాలనీల్లో మౌలిక సదుపాయాలు లేక ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న వారు నివశించేందుకు ఇబ్బందిపడుతున్నారు. ఆయాశాఖల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల సదుపాయాల కల్పనలో జాప్యం జరుగుతుందన్న విమర్శలు లేకపోలేదు. కాలనీలకు వెళ్లే అప్రోచ్ రహదారులు సరిగా లేక నివాసితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

గంజాయి కేసులో ఏడుగురు అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

ఖాజా అలియాస్ అమ్ము ఖాజా, షేక్ కరిముల్లా అలియాస్ పండు ఉన్నారు. నిందితుల్లో ఒకరైన నాగూర్ బాబు వ్యసనాలకు బానిసై, గుర్తు తెలియని వ్యక్తుల వద్ద గంజాయి కొనుగోలు చేసి, మిగిలిన పై ఆరుగురికి విక్రయించాడు. వారంతా అక్కడే గంజాయి సేవిస్తున్న క్రమంలో పోలీసులు దాడి చేశారు. నిందితుల నుంచి రూ.62 వేల విలువైన 1240 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులకు కోర్టుకు హాజరు పరుస్తామని డీఎస్పీ చెప్పారు. సమావేశంలో సిఐ బి.రమేష్‌బాబు, ఎస్ఐలు విజయ్‌కుమార్, అహ్మద్ బాషా, కానిస్టేబుల్స్ ఎం.అంకయ్య, కె.రంజిత్ కుమార్, కె.చిరంజీవి పాల్గొన్నారు.

రాజకీయ పార్టీలతో కలెక్టర్ సమావేశం


ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024కు సంబంధించి ఎన్నికల కమిషన్ అదేశాల ప్రకారం నిర్వహించే వివిధ ప్రక్రియలలో రాజకీయపార్టీలు భాగ స్వాములై తప్పులు లేని ఓటర్ల జాబిత రూపొందించటానికి అధికారులకు సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, జెసి రాజకుమారి, నగర కమిషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్-2024పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. సమావేశంలో బిఎస్‌పి నాయకులు చిరుతనగండ్ల వాసు, సిపిఐ(యం) నాయకులు వై.కష్ణకాంత్, బిజెపి జిల్లా సెక్రెటరీ బాస్కరరావు, కాంగ్రెస్ నాయకులు బోట్ల బ్రహ్మయ్య , టిడిపి గుంటూరు జిల్లా అధ్యక్షులు తెనాలి శ్రావణ్‌కుమార్, వైసిపి నాయకులు ఏ.జోసెప్‌కుమార్ పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ సమ్మరీ రివిజన్-2024లో భాగంగా రాజకీయ పార్టీలు పోలింగ్ స్టేషన్‌కు ఒకరిని చొప్పున బూత్ లెవల్ ఏజెంట్‌ను నియమించాలన్నారు. బూత్‌లెవల్ అధికారులు ఈనెల 21 నుండి ఆగస్టు 21 వరకూ ప్రతి ఇంటినీ సందర్శించి, కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల జాబిలో మార్పులు, చేర్పులపై చర్యలు తీసుకోవాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తుల ఓట్లు వేర్వేరు పోలింగ్ స్టేషన్లలో ఉన్నాయని, ఇంటి నెంబర్లు '0' తో ఉన్నాయని వాటిని సవరించాలని, నూతన ప్రభుత్వ భవనాలు నిర్మిస్తున్నందున ఓటర్లకు అందుబాటులో ఉన్న భవనాల్లోకి పోలింగ్ బూత్‌లు మార్చాలని కోరారు. సమావేశంలో డిఆర్ఒ కె.చంద్రశేఖర్‌రావు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాల సవరణపై దృష్టి

వైసిపి ప్రాంతీయ సమావేశంలో నేతల నిర్ణయం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



సమావేశంలో మాట్లాడుతున్న అయోధ్యరామిరెడ్డి

రాబోయే ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో జరుగుతున్న ఓటర్లజాబితాలపై పార్టీ యంత్రాంగం మొత్తం దృష్టిసారించాలని రాజ్య సభ సభ్యులు గుంటూరు, కష్ణా, ఎన్టీఆర్ జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి కోరారు. గుంటూరులోని బృందావన్ గార్డెన్స్‌లో సోమవారం మూడు జిల్లాల వైసిపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమావేశం జరిగింది. ఈసమావేశంలో అయోధ్య రామిరెడ్డి, ప్రాంతీయ సమన్వయకర్త మర్రిరాజశేఖర్, మంత్రి జోగి రమేష్, మూడు జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు హాజరు అయ్యారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, పవన్ కల్యాణ్ విమర్శలు చేస్తున్నారని అయోధ్యరామిరెడ్డి, మల్లాది విష్ణు, మర్రి రాజశేఖర్ ఆరోపించారు. టిడిపి, జనసేన పొంతనలేని విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఈ రెండుపార్టీలు రాజకీయంగా ఎంతో అయోమయ పరిస్థితిని ఎదుర్కొంటున్నాయని వారు ఎద్దేవా చేశారు. సమా వేశం అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకువీలుగా జగనన్న సురక్షకార్యక్రమం అమలు చేస్తున్నట్టు తెలిపారు. ఎన్ని పార్టీలు కలిసి వచ్చిన రాష్ట్రంలో మళ్లీ ప్రజల ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులకు, నియోజకవర్గ ఇన్చార్జ్ లకు గడప గడపకు మన ప్రభుత్వం - జగనన్న సురక్ష కార్యక్రమాల వేగవంతంపై దిశానిర్దేశం చేశారు.. ఈ సమావేశంలో రాష్ట్ర గహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, ఎన్‌టిఆర్ జిల్లా వైసిపి అధ్యక్షులు వెల్లంపల్లి శ్రీనివాస్, గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షులు డొక్కా మాణిక్య వర ప్రసాద్, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, శాసనసభ్యులు రక్షణ నిధి, మొండితోక జగన్మోహన రావు, కైలే అనిల్ కుమార్, సింహాద్రి రమేష్ బాబు, కొలుసు పార్థసారధి, మద్దాలి గిరిధర రావు, ఆళ్ల రామకష్ణా రెడ్డి, అన్నాబత్తుని శివ కుమార్, కిలారి వెంకట రోశయ్య, తాడికొండ నియోజకవర్గ ఇన్ చార్జ్ కత్తెర సురేష్, గుంటూరు తూర్పు నియోజకవర్గ నాయకురాలు షేక్ నూరి ఫాతిమా, మచిలీపట్నం వైసిపి నాయకులు పేర్ని కృష్ణమూర్తి పాల్గొన్నారు.

20వ రోజుకు గుంటూరు ఛానల్ దీక్షలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకూ పొడిగించి 50వేల ఎకరాలకు సాగునీరు, 50 గ్రామాలకు త్రాగునీరు అందించాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరాహార దీక్షలు సోమవారంతో 20వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా దీక్షలను ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ చిలుకూరి శ్రీరామ్మూర్తి దీక్షలను ప్రారంభించారు. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. దశాబ్దాల తరబడి కాలయాపన జరుగుతున్న ఈ ప్రాజెక్టుకు గత టిడిపి ప్రభుత్వ హయాంలో అన్ని అనుమతులూ వచ్చాయని, ఎన్నికల కోడ్‌తో నిలిచిందన్నారు. తర్వాత వచ్చిన ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. రైతు సంఘాల పోరాటం వల్ల భూసేకరణ ప్రక్రియ ప్రారంభించారని, అయితే అందుకు నిధులు విడుదల చేయకపోవటం వల్ల కాల్వ పనులు ఆగిపోయాయన్నారు. రైతుల ఆందోళన విజయవంతం కావాలని ఆకాక్షించారు. దీక్షలకు అమరావతి దళిత బహుజన జెఎసి నాయకులు బాలకోటయ్య, ఎంసిపిఐ(యు) నాయకులు తూమాటి శివయ్య, అమృతలూరు వెంకటేశ్వర్లు, కాల్వ శ్రీధర్, సూర్యాడు పార్టీ అధ్యక్షులు ఈమని చంద్రశేఖర్, మహిళా నాయకులు నాగలక్ష్మి తదితరులు సంఘీ భావం తెలిపారు. కార్యక్రమంలో అడ్వకేట్ లావు అంకమ్మచౌదరి, కొల్లా రాజమోహన్ తదితరులు పాల్గొన్నారు.



మణిపూర్ క్రైస్తవులపై దాడులను ఆపండి

క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో క్యాండిల్స్ ప్రదర్శన

ప్రజాశక్తి-సత్తెనపల్లి :మణిపూర్ లో క్రైస్తవుల పై జరుగుతున్న దాడులను వెంటనే ఆపాలని సత్తెనపల్లి నియోజకవర్గ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ మరియు యునైటెడ్ క్రిస్టియన్ ఫోరం సభ్యులు డిమాండ్ చేశాయి ఈ మేరకు ఆ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక తాలూకా సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద సభా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా యుపిఎఫ్ ఫౌండర్ రెవా. గొల్లమూడి సుధీర్ కుమార్ మాట్లాడుతూ మణిపూర్ లో గత రెండు మాసాలుగా క్రైస్తవులపై దాడులు జరుగుతున్నాయని అనేకమంది క్రైస్తవులు చంపబడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు .ప్రార్థనా మందిరాలు ధ్వంసం చేస్తున్నారని మందిరాలు కాల్చి వేస్తున్నారని అన్నారు. దీంతో అనేక వందల కుటుంబాలు అడవుల్లోకి వెళ్లి చల్లా చదురైపోయారని అన్నారు.ప్రాణ రక్షణ కోసం రాష్ట్ర సరిహద్దులు దాటి వెళ్లి తలదాచుకుంటున్నారని వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్న కేంద్ర ప్రభుత్వం గానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ స్పందించకపోవడాన్ని అంతర్జాతీయ సంస్థలు తీవ్రంగా ఖండించాలని ఆయన అన్నారు . అనంతరం సత్తెనపల్లి ప్రధాన వీధులలో క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో క్రైస్తవ సంఘాల నాయకులు కే కోటేశ్వరరావు బిఎస్ రావు యు ప్రభాకర్ రావు సత్యానందం పాల్గొన్నారు.

భూముల కోసం ప్రత్యక్ష కార్యాచరణ

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. సమావేశానికి కమిటీ కన్వీనర్ పి.ఆదాం అధ్యక్షత వహించగా వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.లక్ష్మీశ్వరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని 50 వేల ఎకరాలను పేదలకు పంచుతానని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిందని, అసైన్మెంట్ భూములకు పూర్తిస్థాయి హక్కులు ఇస్తామని, రీ సర్వే సందర్భంగా పేదల స్వాధీనంలో ఉన్న భూములకు అన్ని హక్కులు కల్పిస్తామని ప్రభుత్వం ఒకవైపు చెబుతున్నదని అన్నారు. అయితే అనేక చోట్ల పేదలు తమ స్వాధీనంలో ఉన్న భూములకు హక్కులు కావాలని ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఆదాం మాట్లాడుతూ చర్లగుడిపాడులోని 300 ఎకరాల ప్రభుత్వ భూమి సాగు చేస్తుంటే జంగమేశ్వరపురంలోని ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం వారు తమపై దౌర్జన్యం చేసి, తప్పుడు కేసులు పెట్టి, భూములు ఆక్రమించాలని చూస్తున్నారని చెప్పారు. దీనికి వ్యతిరేకంగా హైకోర్టుకెళ్లగా తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందని, తమపై పెట్టిన ట్రెస్‌పాస్ కేసును గురజాల కోర్టు కొట్టి వేసిందని వివరించారు. ఆ భూములతో విశ్వవిద్యాలయం వారికి సంబంధం లేకున్నా ఆక్రమించుకోవాలని చూస్తున్నారని, ఈ విషయంలో న్యాయం కోసం హైకోర్టు తీర్పు వచ్చిన దగ్గర నుండి 3 నెలలుగా కలెక్టర్, ఆర్డీవో, తహశీల్దార్ తదితర రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేదని ఆవేదన బెలిబుచ్చారు. విశ్వవిద్యాలయం వారితో మాట్లాడుతామంటూ అధికారులు కాలయాపన చేస్తున్నారన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తమ గ్రామానికి మంగళవారం రానున్న నేపథ్యంలో వారి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్తామని చెప్పారు. అప్పటికి సమస్య పరిష్కారం కాకుంటే భూముల్లో ప్రత్యక్ష కార్యక్రమం పూనుకుంటామని స్పష్టం చేశారు. ఈ మేరకు తీర్మానాన్ని సమావేశం ఆమోదించింది. సమావేశంలో భూ పోరాట కమిటీ సభ్యులు కె.అక్కులు, బి.సువర్ణబాబు, కె.ఎలమంద, పి.మరియదాసు, పి.బంగారమ్మ, పి.దానమ్మ, పి.వజ్రం, పి.రాణమ్మ, పి.కోటేశ్వరరావు, పి.చిన్నబాబు పాల్గొన్నారు.

నిధులు కేటాయించకుంటే అసెంబ్లీ ముట్టడి

(మొదటి పేజీ తరువాయి)

చిలకలూరిపేట నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి విడుదల రజిని చొరవ చూపి నిధులు విడుదల చేయించాలని కోరారు. నిధులు విడుదలై పనులు చేసేదాక ఈ ప్రాంత రైతులు ఉద్యమించాలని, వ్యవసాయ చట్టాలను రద్దు చేయడానికి ఢిల్లీలో రైతులు చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అవసరమైతే అసెబ్లీ ముట్టడికీ ఈ ప్రాంత రైతులు, మహిళలు వెనకాడబోరని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కీలకమైన పోలవరం ప్రాజెక్టు కూడా కేటాయింపుల్లేక ఎక్కడి పనులు అక్కడ ఆగిపోయాయని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ల పరం చేసేందుకు సన్నాహాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం వ్యవసాయానికి నిధుల కేటాయింపు తగ్గించిందని, వ్యవసాయాన్ని కాపాడుకోవడానికి ఉద్యమించాలని అన్నారు. కార్యక్రమంలో అఖిలపక్ష రాజకీయ వేదిక నాయకులు మాజీ ఎంపిపి ఎన్.బాలకృష్ణ, సిపిఎం నాయకులు కె.నాగేశ్వరరావు, బి.శంకరయ్య, కె.వెంకటశివరావు, కె.శివనాగేశ్వరరావు, సిహెచ్.యానాదులు, నాగులపాడు మాజీ ఎంపిటిసి జి.శైలజ, ఎం.రాఘవయ్య, పి.రాంబాబు, జి.శ్రీనివాసరావు, కె.శ్రీను, పి.శేషగిరిరావు, ఎం.సింగయ్య,


కన్నెగంటి చాయమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డి రమాదేవి తదితరులు

పి.హరిబాబు, ఎస్.రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

బతికుండగానే చనిపోయినట్లు పోస్టులు

ఫేస్‌బుక్ పేజీపై చర్యలు తీసుకోవాలని బాధితుడు ఫిర్యాదు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

సోషల్ మీడియాలో తన ఫొటో పెట్టి మరణించినట్లు పోస్టులు పెట్టిన చిలకలూరిపేట రాజకీయాలు అనే ఫేస్ బుక్ పేజి ఐడి నిర్వహకుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు షెక్ అబ్దుల్లా భాష పట్టణ పోలీస్ స్టేషన్లో సోమవారం ఫిర్యాదు చేశారు. పట్టణంలోని 19వ వార్డుకు చెందిన టిడిపి నాయకుడు, బాధితుడు అబ్దుల్లా తెలిపిన వివరాల ప్రకారం చిలకలూరిపేట రాజకీయాలు అనే ఫేస్ బుక్ పేజీ స్థానిక వైసిపి సోషల్ మీడియా ఐటి విభాగం వారికి అనుబంధంగా నిర్వ హిస్తున్నారని తెలిపారు. ఈ ఫేస్ బుక్ పేజీలో ఆదివారం తెల్లవారు జామున బోయ పాలెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తాను మృతి చెందినట్లు నిర్వహకుడు తన ఫోటో పెట్టీ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేశాడన్నారు. దీనిపై కుటుంబ సభ్యులు, స్నేహితులు ఆందోళన చెంది మానసిక క్షోభకు గురి అయ్యారన్నారు. చిలకలూరపేట రాజకీయాలు ఫేస్ బుక్ నిర్వహకుడిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా అర్బన్ ఎస్సై మోహన్ కుమార్ కు ఫిర్యాదు చేశామన్నారు. ఈ సందర్భంగా ఎస్.ఐ మోహన్ మాట్లాడుతూ విచారించి చట్టపరమై న చర్యలు తీసుకుంటా మన్నారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్ ఖాన్, టిడిపి నాయకులు జంగా వినాయక రావు, నియోజవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జానీ భాష, పల్నాడు జిల్లా మైనార్టీ సెల్ నాయకులు ఎస్ఎం కమల్ భాష, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మద్దుమాల రవి పాల్గొన్నారు.



పట్టణ ఎస్ఐకి వినతి పత్రం ఇస్తున్న టిడిపి నాయకులు, బాధితుడు



మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	: 37,050
మిర్చి ఎగుమతి	: 34,864
మిర్చి నిల్వ	: 11,284

మిర్చి ధరలు

	రూపాయలలో
334	11,500 - 23,000
నెం.5	13,000 - 22,000
273	21,300 - 21,300
341	11,500 - 21,000
సూపర్ 10	16,500 - 23,500
నాన్ ఎసి	
తేజ	10,500 - 24,500
బడిగి	14,500 - 25,500
దేవనూరు డీలక్స్	21,000 - 21,000
తాలుకాయలు	5,000 -14,500
ఎసి	
334	12,000 - 19,000
నెం.5	21,000 - 21,000
341	14,000 - 21,500
తేజ	16,000 - 24,700
బడిగి	14,000 - 24,200
దేవనూరు డీలక్స్	18,000 - 18,500
తాలుకాయలు	7,000 -13,500

వసతి గృహంలో న్యాయ విజ్ఞాన సదస్సు



మాట్లాడుతున్న న్యాయమూర్తి జె శ్రీసీత

ప్రజాశక్తి -తెనాలి

విద్యార్థి దశలోనే క్రమశిక్షణను అలవర్చుకోవాలని, చెడు సహవాసాలకు దూరంగా ఉండాలని రెండవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జె శ్రీ సీత చెప్పారు. రూరల్ గ్రామం అంగలకుదురు లోని కళాశాల బాలికల వసతి గృహంలో సోమవారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సు అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. తొలుత ఆమె వసతి గృహంలోని విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు అందుతున్న సదుపాయాలను తెలుసుకున్నారు. వారితో కలిసి భోజనాన్ని రుచి చూశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు, గురువుల పట్ల గౌరవంతో మెలగాలన్నారు. సామాజిక మాధ్యమాల వినియోగానికి సాధ్యమైనంత దూరంగా ఉండాలని చెప్పారు. వాటి వలన ఎదురయ్యే దుష్పరిణామాలను కూడా వివరించారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, ఏదైనా సమస్య ఎదురైనప్పుడు లిఖితపూర్వకంగా మండల న్యాయ సేవాధికార సంస్థకు ఫిర్యాదు చేస్తే తగు చర్యలు తీసు కుంటామన్నారు. సదస్సులో ఎస్సై ప్రసన్న కుమార్, హెచ్ డబ్ల్యు ఒ సరోజిని, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది మహబూబ్, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

జీరో పేమెంట్‌తో విద్యుత్ వాహనాలు

ప్రజాశక్తి-గుంటూరు : జిల్లాలో కాలుష్య నివారణకు విద్యుత్ వాహనాలు దోహదం చేస్తాయని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఇందుకుగాను ఆంధ్ర ప్రదేశ్ నూతన, పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివద్ది సంస్థ ద్వారా ప్రభుత్వ ఉద్యోగస్తులు, కార్పొరేషన్లు, గ్రామ/వార్డు సచివాలయాలు, కార్పొరేట్ బ్యాంక్, టీచర్లు, కో-ఆపరేటివ్ సొసైటీలు వాహనం కొరకు నెడ్‌క్యాప్, గుంటూరు నందు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చున్నారు. సోమవారం కలెక్టరేట్ ప్రాంగణంలో విద్యుత్ వాహనాల ప్రదర్శన శిబిరాన్ని జెసి రాజకుమారితో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. నెడ్ క్యాప్ ద్వారా జీరో పేమెంట్‌తో నెలసరి వాయిదాల చెల్లింపు విధానంలో వాహనాలు కొనుగోలు చేయవచ్చున్నారు. ఈ వాహనాలను ఒక్కసారి ఛార్జింగ్ చేసుకున్నట్లు అయితే 90 నుండి వంద కిలో మీటర్ల వరకు నడుస్తాయని, డబ్బులు ఆదా అవుతాయన్నారు. విద్యుత్ వాహనాల వినియోగంపై అవగాహనకు ఏర్పాటు చేసిన ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు. కార్యక్రమంలో డీఆర్ఓ కే.చంద్రశేఖరరావు, నెడ్ క్యాప్ జిల్లా మేనేజర్ వి.కృష్ణారెడ్డి అధికారులు పాల్గొన్నారు.



ఉపకార వేతనాల పంపిణీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఉపకార వేతనాలతో విద్యార్థులకు ఎంతో ఊరట లభిస్తుందని రాజ్య సభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి తెలిపారు.. సోమవారం గుంటూరు నగరంలోని పెదపలకలూరు శ్రీ చైతన్య పబ్లిక్ స్కూల్ గ్రౌండ్స్ నందు యేరువ కోటిరెడ్డి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కాలర్‌షిప్స్ పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలుతో కలిసి ఆళ్ల అయోధ్య రామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభకు వైసిపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూనె ఉమామహేశ్వరరెడ్డి అధ్యక్షత వహించారు. ఆళ్ల అయోధ్య రామిరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలకు చెందిన నిరుపేద మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ పంపిణీ చేయడం, ఈ సంవత్సరం 50 విద్యా సంస్థల నుండి హాజరైన అన్ని తరగతులకు చెందిన 1600 మంది విద్యార్థులకు రూ. 1.51కోట్ల ఉపకార వేతనాలు అందజేయడం అభినందనీయమన్నారు.. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు యేరువ సాయిరాం, యేరువ జగదీశ్వరి, యేరువ శ్రీవేణి, శ్రీలలిత, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు పోలూరి వెంకట్ రెడ్డి, మల్లేశ్వరి, నూనె గంగాధర రెడ్డి, అనిల్, హనుమంతరావు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

పెరిగిన పసుపు ధరలు

ప్రజాశక్తి-దుగ్గిరాల :స్థానిక వ్యవసాయ మార్కెటింగ్ యార్డులో సోమవారం పసుపు ధరలు అకస్మాత్తుగా ఒక్కరోజులోనే క్వింటాలుకు దాదాపు రూ.1300 పెరిగి గరిష్ట ధర రూ. 9100 చేరినది. ధరలు అకస్మాత్తుగా పెరగటంతో అమ్మకాలు తగ్గాయి. ధరలు ఇంకా పెరుగుతాయని రైతులు పెద్ద ఎత్తున అమ్మకాలకు పాల్పడలేదు. కేవలం 649 కింటాళ్ల మాత్రమే అమ్మకాలు జరిగినాయి. ఆన్లైన్లో ఆగస్టు నెల ధరలు రూ.12 వేల పైచిలుకు చూపిస్తున్నాయి. దీనితో ధరలు ఇంకా పెరుగుతాయని సర్వత్ర ఆశిస్తున్నారు.

స్వచ్ఛసర్వేక్షణ్‌లో మెరుగైన ర్యాంకు కోసం కృషి

ప్రజాశక్తి-గుంటూరు

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా తమ అభిప్రాయాలు ఫోన్ ఓటిపి ద్వారా తెలియచేసి, గుంటూరు నగరానికి మెరుగైన ర్యాంక్ రావడంలో భాగస్వాములు కావాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి కోరారు. సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో విభాగాధిపతులు, నోడల్ అధికారులతో స్వచ్ఛ సర్వేక్షణ్, జగనన్న సురక్ష, ఓటర్‌సర్వే, డోర్ నంబర్స్ కేటాయింపుపై సమీక్షిం చారు. కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్- 2023లో నగరానికి మెరుగైన ర్యాంక్ సాధనకు జిఎంసి కృషి చేస్తుందని, నగర ప్రజలు కూడా కేంద్ర ప్రభుత్వం నిర్వహించే స్వచ్ఛ సర్వేక్షణ్ యాప్‌ల ద్వారా ఫోన్‌లకు వచ్చే ఓటిపిలను జిఎంసి సచివాలయ కార్యదర్శులకు తెలియజేసి, తమ అభిప్రాయాలు నమోదు చేయాలని కోరారు. సచివాలయ కార్యదర్శు లు స్వచ్ఛ సర్వేక్షణ్‌పై ప్రజలకు అవగాహన కల్పించేలా నోడల్ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. జగనన్న సురక్షలో ఇంటింటి సర్వే నూరు శాతం పూర్తి చేయాలని, సురక్ష షెడ్యూల్ మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు లేదా సర్టిఫికెట్ అందించాలని స్పష్టం చేశారు. 21 నుండి ఆగస్ట్ 21 వరకు జరిగే ఇంటింటి ఓటర్ సర్వేలో బిఎల్ఓలు ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలన్నారు. సదరు ఓటర్లు అదే డోర్ నంబర్‌లో ఉంటున్నారా, ఫోటోలు సరిగా ఉన్నాయా, వయస్సు, జెండర్, పేర్లు సరిగా ఉన్నాయో లేదో పరిశీలించాలన్నారు. ఓటర్ల సర్వేపై జిఎంసి ప్రధాన కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేయాలని అదనపు కమిషనర్‌ని ఆదేశించారు. నాడు-నేడు పనులపై సమీక్షించారు.సమావేశంలో అదనపు కమిషనర్ పి.రోజా, డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కష్ణయ్య, రవీంద్ర, సిటీ ప్లానర్ ప్రదీప్‌కుమార్, మేనేజర్ శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



దళిత బహుజనులు సంఘటితం కావాలి

ప్రజాశక్తి-గుంటూరు

నానాటికీ దళితులు, గిరిజనులు, బీసీలు అన్ని రంగాల్లో అణచివేతకు గురవుతున్న నేపథ్యంలో దళిత బహుజనులు సంఘటిత శక్తిగా ఎదగాల్సిన అవసరం ఉందని బహుజన ఉద్యమనేత ఉగ్గం సాంబశివరావు అన్నారు. సోమవారం అరండల్‌పేటలోని భీమ్ భారత్ కార్యాలయంలో కారంచేడు మృత వీరుల సంస్మరణ సభ నిర్వహించారు. సాంబశివరావు. మాట్లాడుతూ సంఘటన జరిగి 38 ఏళ్లు గడుస్తుందని, ఇప్పటికీ అనేక చోట్ల బడుగు బలహీన వర్గాలపై అగ్రవర్ణ పెత్తందారులు వివిధ రూపాల్లో దాడులు, అణచివేత కొనసాగిస్తున్నారన్నారు. దీనికి వ్యతిరేకంగా దళిత బహుజనులు సంఘటతమై పాలకులుగా ఎదిగిన రోజే ఈ దాడులు ఆగుతాయని అడ్వకేట్ వై.కోటేశ్వరరావు అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన భీమ్ భారత రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో దళిత, గిరిజనులపై జరుగుతున్న అత్యాచారాలు, అణిచివేతలకు వ్యతిరేకంగా జులై 17 నుండి ఆగస్టు 6 చుండూరు మారణహోమం రోజు వరకు పల్లె పల్లెనా దళిత బహుజన చైతన్య సమావేశాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో విసికె రాష్ట్ర అధ్యక్షులు ఎన్.జె.విద్యాసాగర్, అంకం శ్యామ్, గంగోలు శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.



కందిపప్పు విక్రయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

రాయితీపై కందిపప్పు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - వినుకొండ : నిత్యావసర సరుకుల ధరలు పెరిగిన నేపథ్యంలో ప్రజలకు రాయితీపై కందిపప్పును అందిస్తున్నట్లు ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు చెప్పారు. వినుకొండ డాల్ మిల్లర్స్ అసోసియేషన్ సహకారంతో కిలో రూ.130కు కందిపప్పు విక్రయ కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. బహిరంగ మార్కెట్లో కంటే రూ.10 తక్కువకు కిలో కందిపప్పు అందిస్తున్నట్లు చెప్పారు. దీంతోపాటు కిలో బియ్యాన్ని రూ.49కు విక్రయించేందుకు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు ముందుకు రావడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, కౌన్సిలర్ షకీలా, వైసిపి నాయకులు రామిరెడ్డి, రామతులసిరెడ్డి పాల్గొన్నారు.



లావాదేవీల నిర్వహణ కోసం బ్యాంకుకు వచ్చిన రైతులు

నెల రోజులుగా స్తంభించిన బ్యాంకు కార్యకలాపాలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : సాంకేతిక సమస్యతో నెలరోజులుగా బ్యాంకు కార్యకలాపాలు స్తంభించాయి. సత్తెనపల్లి మండలం భృగుబండ యూనియన్ బ్యాంక్‌లో ఆన్‌లైన్ పనిచేయక పోవటంతో నెల రోజులుగా బ్యాంకు లావాదేవీలు నిలిచి రైతులు, ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భృగుబండ రైల్వే గేటు స్థానంలో అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మిస్తున్న క్రమంలో బిఎస్ఎన్ఎల్ కేబుల్ తెగిపోవడంతో సాంకేతిక సమస్యలు తలెత్తి బ్యాంకు కార్యకలాపాలు స్తంభించాయి. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావటంతో రైతులు పంట రుణాలు తీసుకునేందుకు, ఇతర లావాదేవీలకు ఎక్కువగా వస్తున్నారు. వారందరికీ సేవలు అందక ఇబ్బంది పడ్డారు. అయితే కేబుల్‌ను బిఎస్ఎన్ఎల్ సిబ్బంది సరిచేయడంతో సోమవారం సాయంత్రం కార్యకలాపాలను పునరుద్ధరించినట్లు బ్రాంచి మేనేజర్ ప్రసాద్ తెలిపారు.

పాఠశాలలో అపరిశుభ్రతపై ఆగ్రహం

ప్రజాశక్తి - విజయపురిసౌత్ : స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను ఎంపిడిఒ కోటేశ్వరరావు, ఎంఇఒ వి.నాగయ్య సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. పిటిజి పాఠశాలలో వంటశాల అపరిశుభ్రతంగా ఉండటంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణలో పిచ్చిమొక్కలు, ముళ్లచెట్లను తొలగించాలని ఆదేశించారు.

అటవీ భూములను ఆక్రమిస్తే చర్యలు

ప్రజాశక్తి - విజయపురిసౌత్ : విజయపురిసౌత్ రేంజ్ పరిధిలోని అటవీ భూములను ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ జి.వెంకట్రావు సోమవారం పరిశీలించారు. కొప్పునూరు, నాగులవరం బీట్‌లను పరిశీలించి అటవీ భూములు ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ అనిల్ కుమార్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, సిబ్బంది నాగేశ్వరరావు, గేమ్యా ఉన్నారు.



ఆర్థిక మోసాలు.. స్థల వివాదాలు..

- ఎస్పీకి అందిన ఫిర్యాదుల్లో ఎక్కువ ఇవే
- జగనన్నకు చెబుదాంకు వినతుల వెల్లువ



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ రవిశంకర్‌రెడ్డి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

రెండెకరాల పొలం కొనుగోలుకు ఒప్పందం రాసుకుని రూ.5 లక్షలు ఇచ్చినా ఇప్పుడు రిజిస్ట్రేషన్‌కు రావడం లేదని చిలకలూరిపేటకు చెందిన వ్యక్తి ఫిర్యాదు చేయగా భర్త తాగుడుకు బానిసై హింసిస్తున్నాడని, కారంపూడికి చెందిన మహిళ వాపోయారు. రూ.10 లక్షల బంగారం చోరీపై 4 నెలల కిందట ఫిర్యాదు చేసినా వినుకొండ పోలీసులు పట్టించుకోవడం లేదని మరోమహిళ ఫిర్యాదు చేశారు. ఇలా.. ఆస్తి, కుటుంబ వివాదాలపై అధిక ఫిర్యాదులు ఎస్పీకి అందాయి. పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'జగనన్నకు చెబుదాం'లో ఫిర్యాదులను ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి స్వీకరించారు. అర్జీలను గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్జిదార్లకు నరసరావుపేటకు చెందిన మిట్టపల్లి చంద్రమోహన్‌రావు భోజనాన్ని సమకూర్చగా ఎస్పీతోపాటు ఇతర అధికారులు, అన్నదాన ఆర్గనైజర్లు బచ్చు వెంకట సత్యనారాయణ వడ్డించారు. ఎఆర్ అదనపు ఎస్పీ డి.రామచంద్రరాజు, క్రైమ్ అదనపు ఎస్పీ ఎస్.కె చంద్రశేఖర్, ఎఆర్ డీఎస్పీ బి.చిన్నికృష్ణ, డీఎస్పీలు కె.వి.మహేష్, పి.రాజు, బి.ఆదినారాయణ, యు.రవిచంద్ర, సిఐలు,ఎస్ఐలు పాల్గొన్నారు.

వైద్యం కోసం అప్పుల పాలయ్యా



సమీప బంధువు జూపల్లి ఆంజనేయులుతో కలిసి అతని ద్విచక్ర వాహనంపై కూలి పనికి వెళ్లి వస్తున్న క్రమంలో వాహనం ఢీకొట్టిందని, ఆంజనేయులుకు స్వల్ప గాయాలు కాగా తాను తీవ్రంగా గాయపడ్డానని మండల కేంద్రమైన మాచవరానికి చెందిన మర్రి దయారత్నం చెప్పారు. తనకు చికిత్స కోసం ఇప్పటి వరకు రూ.2 లక్షలు కాగా ఇంకో రూ.లక్ష వరకు అవుతాయని వైద్యులు చెబుతున్నారని పేర్కొన్నారు. ప్రమాదానికి కారణమైన వాహన యాజమాని పోలీసుల సమక్షంలో స్వల్ప గాయాలైన జూపల్లి ఆంజనేయులకు రూ.3.50 లక్షలు ఇచ్చారని, తనకు మాత్రం రూ.50 వేలే ఇచ్చారని వివరించారు. చికిత్స కోసం అప్పులపాలైన తనకు న్యాయం చేయాలని ఎస్ఐను కోరగా కేసు పరిష్కారమైన దృష్ట్యా ఏమీ చేయలేమని చెప్పారని తెలిపారు. ప్రమాదానికి కారణమైన వాహన యజమాని నుండి తనకు పరిహారం ఇప్పించాలని కోరారు.

ఇంటిని కోర్టు ద్వారా కొన్నా బెదిరింపులు



2013లో మాచర్ల కోర్టు వేసిన వేలం పాటలో కొనుగోలు చేసిన మచర్లలోని 2 సెంట్ల రేకుల ఇంటికి రూ.6.30 లక్షలు వెచ్చించానని, కోర్టు తనకు చేసిన రిజిస్ట్రేషన్‌కు సంబంధించి ఇవ్వాల్సిన పత్రాల మంజూరులో ఏర్పడిన జాప్యం తెలుసుకున్న ఇంటి యజమాని దేవేళ్ల గోవిందు ఇంటిని స్వాధీనం చేయకుండా మళ్లీ కోర్టును ఆశ్రయించారని మాచర్లకు చెందిన బత్తుల వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశారు. దీనిపై కోర్టు వివాదాలు నడిచిన పదేళ్ల అనంతరం 5 నెలల క్రితం కోర్టు తనకు పూర్తి హక్కులతో స్వాధీనం చేసిందని, ఈ క్రమంలో ఇంటిని అద్దెకు ఇవ్వగా మళ్లీ తనపై వేధింపులకు పాల్పడుతున్న గోవిందు, అతని కుమారుడు రాజుపై చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై మచర్ల పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని చెప్పారు.

ఒక స్థలం చూపించి మరో స్థలం రిజిస్ట్రేషన్



ఒక స్థలం చూపించి మరో స్థలం రిజిస్ట్రేషన్ చేసి మోసం చేసిన నరసరావుపేట మండలం అల్లూరివారిపాలేనికి చెందిన వజ్జా వెంకటేశ్వర్లు సునీత దంపతులపై చర్యలు తీసుకోవాలని బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం కారుమంచికి చెందిన గమిడి చినసుబ్బారావు ఫిర్యాదు చేశారు. 30 సెంట్ల స్థలాన్ని రూ.42 లక్షలకు కొనుగోలు చేశానని, రిజిస్ట్రేషన్ రోజు అదే సర్వే నం.లో ఉన్న మరో 30 సెంట్లు రిజిస్ట్రేషన్ చేశారని, అయితే భౌతికంగా 15 సెంట్లు మాత్రమే ఉందని చెప్పారు. మొత్తంగా రూ.25 లక్షలు మోసం చేసారని వివరించారు.

బాకీ తీర్చాలన్నందుకు అన్నావదినల దాడి



తన అన్నయ్య పాలపర్తి నాగేశ్వరరావుకు 2018లో రూ.4 లక్షలు ఇచ్చానని, ఏడాదిన్నర తర్వాత ఆ డబ్బును తిరిగివ్వాలని అడిగినా ఇవ్వకపోవడంతో కోర్టును ఆశ్రయించానని చిలకలూరిపేటకు చెందిన పాలపర్తి శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు. అనేక వాయిదాలు అనంతరం నగదు ఇస్తానని కోర్టు ఎదుట అంగీకరించాడని, అయితే మూడ్రోజుల కిందట అన్న, వదిన, వదిన బంధువులు తనపై దాడి చేసి చెయ్యి విరగ్గొట్టారని వాపోయాడు. చిలకలూరిపేట పోలీసులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని, అన్న నుండి ప్రాణహాని ఉందని, తనకు రక్షణ కల్పించాలని వేడుకున్నారు.

ఫిర్యాదు చేసినందుకు పోలీసుల దుర్భాషలు



సమస్యపై మాచర్ల పోలీసులను ఆశ్రయి ంచగా న్యాయం జరక్కపోవడంతో ఇటీవల స్పందనలో ఫిర్యాదు చేశానని, దీంతో మాచర్ల ఎస్ఐ, సిఐలు తనను దుర్భాషలాడారని మాచర్ల మండలం రాయవరానికి చెందిన కామిశెట్టి చెన్నకేశవులు, లక్ష్మీనరసమ్మ దంపతులు వాపోయారు. తమకు చెందిన ఎకరం పొలాన్ని సమీప బంధువు హైమావతి నకిలీ పత్రాలతో అక్రమించాలని చూస్తున్నారని, పత్తి సాగు చేస్తే రాత్రికి రాత్రి ధ్వంసం చేశారని వివరించారు. దీనిపై పోలీసులను సంప్రదించగా వారు ఏకపక్షంగా వ్యవహరిస్తూ తనకు అన్యాయం చేస్తున్నారని తెలిపారు.

కుమార్తె ఆచూకీ కోసం



శావల్యాపురం మండలం చినకంచర్లకు చెందిన చెంచమ్మ మిరపకాయలు కోసేందుకు కూలి పనులకు తమ గ్రామానికి వచ్చేదని, భర్తను విభేదించి తన వద్ద ఉంటున్న కుమార్తెకు మాయ మాటలు చెప్పి అదే గ్రామానికి చెందిన మరొకరితో వివాహేతర సంబంధం పెట్టిందని, ఈ క్రమంలో తన కుమార్తె నెల క్రితం పారిపోయిందని క్రోసూరు మండలం అందుకూరుకు చెందిన జి.దానమ్మ ఫిర్యాదు చేశారు. తన కుమార్తె ఆచూకీ కోసం చెంచమ్మను విచారించి రాబట్టాలని కోరారు.

పాఠశాల స్థలాన్ని ఆక్రమించారు



పాఠశాల ఆటస్థలమైన 30 సెంట్లను గ్రామానికి కొందరు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని, నాదెండ్ల మండలం గణపవరానికి చెందిన ఆవుల సాంబశివరావు, మరికొంతమంది ఫిర్యాదు చేశారు. పాఠశాలకు ఆట స్థలం, వంట గది లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆక్రమణ దారులపై చర్యలు తీసుకుని ఆ స్థలాన్ని పాఠశాలకు స్వాధీనం చేయాలని కోరారు. దీనిపై కలెక్టర్‌కు సైతం గతంలో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

కలెక్టరేట్‌లో 311 ఫిర్యాదులు



కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 311 అర్జీలు అందగా ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, జెసి ఎ.శ్యాంప్రసాద్, డిఆర్ఒ వినాయకం స్వీకరించారు. అర్జిదార్లకు భోజనాలను రెడ్‌క్రాస్ సమకూర్చింది.



తల్లిదండ్రుల నిర్లక్ష్యానికి గురై మేనత్త, మావయ్య ద్వారా 5వ తరగతిని ఏడాది కిందట పూర్తి చేసిన తాను కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహంలో ప్రవేశం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నా, మంత్రి అంబటి రాంబాబు సిఫార్సు చేసినా సీటు కేటాయించలేదని బెల్లంకొండ మండలం వెంకటాయపాలేనికి చెందిన భార్గవి ఫిర్యాదు చేశారు. రాజుపాలెం, బెల్లకొండ మండలాల్లోని కెజిబివిల్లో సీటు కేటాయించి చదువుకు అవకాశం ఇవ్వాలని కోరారు.




వైసిపి నాయకుడు వేధిస్తున్నాడని నూజెండ్ల మండలం మృత్యుంజయ పురానికి చెందిన ఆశా వర్కర్ శీలం సరోజిని ఫిర్యాదు చేశారు. తాను 2008 నుండి సమర్థవంతంగా పని చేస్తుండగా తనపై ఉన్నతాధికారులకు ఉద్దేశ పూర్వకంగా ఫిర్యాదుల చేస్తున్నారని, గతేడాది నవంబర్ నుండి వేతనం రాలేదని తెలిపారు. దీనిపై కలెక్టర్‌కు ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదు చేశానన్నారు.



రాష్ట్రవ్యాప్తంగా 25 వేల మంది ఉన్న తమ సామాజిక తరగతికి గుర్తింపు ఇవ్వాలని కోరుతూ ఏపీ పిరమలై కల్లర్ తేవర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విన్నవించారు. 2016 నుండి వినతి పత్రాలు ఇస్తున్నా స్పందించడం లేదని సంఘం ఉమ్మడి గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి నటరాజ్ వెంకటేష్ తేవర్ చెప్పారు. పదో తరగతి తర్వాత ఉన్నత చదువులకు కుల ధ్రువీకరణ పత్రం తప్పనిసరి అయిన నేపథ్యంలో ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని చెప్పారు.

వారసత్వంగా సంక్రమించిన 1.40 ఎకరాల పొలాన్ని వెబ్ ల్యాండ్‌లో నమోదు చేయాలని ఏడాదిగా తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగినా ఫలితం లేదని నూజెండ్ల మండలం కొత్తనాగిరెడ్డిపల్లికి చెందిన వికలాంగులుడు లేళ్ల వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశారు.



భర్త 11 ఏళ్ల క్రితం మృతి చెందాడని అప్పటి నుండి తనకు రేషన్ కార్డు, వితంతు పింఛను కోసం ఎన్నిసార్లు దరఖాస్తు చేసినా, అధికార్ల చుట్టూ తిరిగినా మంజూరు కావడం లేదని నరసరావుపేట మండలం గోనేపూడికి చెందిన వీర్ల భూలక్ష్మి ఫిర్యాదు చేశారు.

మండలాల్లో అధికారులు 9.30 గంటలకు స్పందనలో ఉండాలి

- **గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి**
- **కలెక్టర్ స్పందనకు 192 అర్జీలు**

ప్రజాశక్తి-గుంటూరు

స్పందన కార్యక్రమంలో ప్రజలు అందించిన అర్జీలను నిర్ణీత గడువులోగా తిరిగి రీఓపెన్ కాకుండా వుండే విధంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం కలక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, జెసి రాజకుమారి, డిఆర్ఓ కె.చంద్రశేఖరరావు, డిప్యూటీ కలెక్టర్ లలితా ప్రజల నుండి 192 అర్జీలను స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ మండల కేంద్రాల్లో జరిగే స్పందన కార్యక్రమంలో సంబంధిత అధికారులందరూ ఉదయం 9.30 గంటల నుండి ప్రజలకు అందుబాటులో ఉండి వారి నుండి ఫిర్యాదులు స్వీకరించి సకాలంలో పరిష్కరించాలన్నారు. నేషనల్ సేవింగ్స్ పథకం క్రింద ఉద్యోగులు అందరూ పొదుపు పథకంలో చేరాలన్నారు. ప్రస్తుతం చేసే చిన్న చిన్న మొత్తాలు భవిష్యత్తులో పెద్ద మొత్తాలుగా మారి ఆర్థిక అవసరాలకు ఉపయోగపడతాయన్నారు. గతంలో ప్రత్యేకంగా కలెక్టరేట్‌లో పొదుపు విభాగాన్ని నిర్వహించే వారని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. వచ్చే బుధవారం లోపు డ్రాప్ అవుట్ అయిన పిల్లలందరూ బడుల్లో చేరే విధంగా చర్యలు తీసుకోవాలని డిఇఒను ఆదేశించారు. విద్యార్థులకు అందించాల్సిన కిట్లను వందశాతం పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ సిఈఓ జె.మోహనరావు, డీఆర్డీఏ, డ్వామా పీడీలు హరిహరనాథ్, యుగంధర్ కుమార్, సాంఘీక సంక్షేమ శాఖ డీడీ మధుసూధనరావు, పంచాయతీ రాజ్ ఎస్.ఇ గుర్రం బ్రహ్మయ్య, డిపిఒ కేశవరెడ్డి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్, జెసి తదితరులు



చిన్న రోడ్లలో భారీ వాహనాలతో ఇక్కట్లు..

పేరేచర్ల జగనన్న లేఅవుట్‌లో నిర్మాణాలకు మెటీరియల్ తరలింపునకు ప్రత్యేకంగా రోడ్డు సదుపాయం ఉన్నా, గ్రామంలోని చిన్న రోడ్లును వినియోగిస్తూ, ప్రతి రోజూ భారీ వాహనాలు తిరుగుతున్నాయని, ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ఆందోళన చెందుతున్నామని, కావున లే అవుట్‌కు ఏర్పాటు చేసిన రహదారిలోనే వాహనాలు వెళ్లేలా చూడాలని గ్రామ ప్రజలు స్పందనలో అర్జీ అందచేశారు. మొదట్లో లే అవుట్‌కు బండారుపల్లి మేజర్ కెనాల్ వైపు ఉన్న రోడ్డు అని చెప్పారని, కానీ గ్రామంలో ఉన్న రోడ్లు ఉపయోగిస్తున్నారన్నారు. 12 అడుగుల వెడల్పు మాత్రమే ఉన్న వరదరాజులుస్వామి గుడి వీధిలో 50 టన్నుల లోడ్ ఉన్న వాహనాలు ప్రయాణిస్తున్నారన్నారు. ఆదారిలోనే ప్రభుత్వ హైస్కూల్ ఉందని ప్రతి రోజూ వందలాది మంది విద్యార్థులు పాఠశాలకు వెళతున్నారని, అలాగే పలు ప్రైవేటు విద్యా సంస్థల బస్సులు కూడా పిల్లల్ని ఎక్కించుకోవాల్సి ఉందన్నారు. వేళాపాళా లేకుండా వాహనాలు, పెద్ద పెద్ద హారన్లు మోగించుకుంటూ ప్రయాణిస్తున్నాయన్నారు. దీంతో ఆ రహదారి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, తక్షణమే మెటీరియల్ సరఫరా చేసే భారీ వాహనాలను ఆ దారి గుండా వెళ్లకుండా నిలుపుదల చేయాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో పి.శివన్నారాయణ, సిహెచ్.శ్యామ్‌సుందరం, యం.ప్రసాద్, ఆర్.వెంకటరత్నం, వై.లక్ష్మి, వై.వరలక్ష్మి, సిహెచ్.సుమతి తదితరులున్నారు.



ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

పెదకాకాని మండలం, నంబూరులోని శివదుర్గా కాలనీ ఏరియాలో కొన్ని ఏళ్ల నుండి నివాసం ఉంటున్న ఎస్టీలకు చెందిన 60 మంది పేదలకు పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ కాలనీ వాసులు స్పందనలో అర్జీ అందచేశారు. ఎస్‌టి కమిషన్ చైర్మన్ ఇటీవల కాలనీని పర్యటించే వరకూ ఎలాంటి మౌలిక వసతులూ లేవని, తర్వాత కరెంటు, నీళ్లు వంటి కొన్ని సదుపాయాలు కల్పించారన్నారు. ఇంకా రోడ్లు, డ్రైనేజి సదుపాయాలు కల్పించాల్సి ఉందన్నారు. కావున కాలనీలో నివశిస్తున్న పేదలకు అదే స్థలాలు కేటాయిస్తూ పట్టాలు మంజూరు చేసి, మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో జెఎంజె సోషల్ సర్వీసెస్ సంస్థ ప్రతినిధి కె.ఐజాక్, కాలనీ వాసులు సిహెచ్.వరద తదితరులున్నారు.

లోకల్ చానల్స్‌కు అక్రిడిటేషన్లు ఇవ్వాలని వినతి

లోకల్ ఎమ్మెస్ఓలలో ప్రసారం అవుతున్న లోకల్ ఛానల్స్‌కి అక్రిడేషన్లు మంజూరు చేయాలని కోరుతూ గుంటూరు లోకల్ ఛానల్ అసోసియేషన్ ప్రతినిధులు స్పందనలో అర్జీ అందచేశారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటున్న లోకల్ ఛానల్స్‌కు గుర్తింపు నిరాకరించటం తగదని అసోసియేషన్ ప్రతినిధులు అన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు ఇక్బాల్, స్వచ్ఛంద ప్రసాద్, అసిఫ్, పరుశురామ్ తదితరులు పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్

జిఎంసి స్పందనకు 46 ఫిర్యాదులు

ప్రజాశక్తి-గుంటూరు

జగనన్నకు చెబుదాం, స్పందన కార్యక్రమాల్లో అందే ఫిర్యాదులు రీ ఓపెన్ అయితే విభాగాధిపతులే నేరుగా పరిశీలించి పరిష్కరించాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో స్పందన నిర్వహించారు. కమిషనర్ తొలుత జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్ష, స్పందన పోర్టల్, ఈ.ఆర్.పి., వాట్స్ అప్, కాల్ సెంటర్ల ద్వారా అందిన ఫిర్యాదుల పై అధికారులతో, సంబందిత సిబ్బందితో సమీక్షించి ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అర్జీలలో పట్టణ ప్రణాళిక విభాగం 19, ఇంజినీరింగ్ విభాగం 10, రెవెన్యూ విభాగం 7, ప్రజారోగ్య విభాగం 7, ఉపా సెల్ విభాగం సంబంధించి 3 ఫిర్యాదులు, మొత్తం 46 ఫిర్యాదులు అందాయని అధికారులు తెలియజేశారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ పి.రోజా, డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, రవీంద్ర, సిటీ ప్లానర్ ప్రదీప్‌కుమార్, బయాలజిస్ట్ మధుసూదన్, మేనేజర్ శివన్నారాయణ, ఉపా సెల్ సూపరిండెంట్ వెంకటేశ్వర్లు విభాగాల అధికారులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ వద్ద నిరసన తెలియచేస్తున్న బాధితులు, నాయకులు

జున్నూషాద్‌నగర్ బాధితులకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

పొన్నూరు రోడ్డులోని జున్నూషాహిద్ నగర్‌లో ముస్లింల ఇళ్లను జిఎంసి అధికారులు కూల్చివేయటాన్ని నిరశిస్తూ కాలనీ వాసులు, బాధితులు సోమవారం కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టారు. గతంలో రెండు ఇళ్లను కూల్చిన అధికారులు తాజాగా సోమవారం నాలుగు ఇళ్లను కూల్చారు. ఇళ్లు కూల్చోద్దని, తమకు ప్రత్యామ్నాయం లేదని బాధితులు వేడుకున్నా పట్టించుకోలేదని బాధితులు వాపోయారు. ఇళ్లు కూల్చివేత ఆపాలని క్రేన్‌కు అడ్డుగా వెళ్లిన స్థానిక సిపియం నాయకుడు కార్తీక్ చేతికి క్రేన్ తగిలి గాయమైంది. ఇళ్లు కూల్చోదని అడ్డుగా నిలబడిన కార్తీక్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని స్థానిక పాతగుంటూరు పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఇళ్లు కూల్చివేయటాన్ని నిరశిస్తూ బాధితులు పెద్ద సంఖ్యలో కలెక్టరేట్ వద్దకు చేరుకొని స్పందనలో కలెక్టర్‌కు అర్జీ అందచేశారు. బాధితుల ఆందోళనకు ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.ఎ.చిష్టీ, జిల్లా అధ్యక్షులు షేక్.బాషా, టిడిపి గుంటూరు తూర్పు నియోజక వర్గ ఇన్‌చార్జి నసీర్ అహ్మద్, టిడిపి గుంటూరు ఈస్ట్ ప్రెసిడెంట్ జమీర్, సామాజిక కార్యకర్త బాజీ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు మీడియాతో మాట్లాడుతూ తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని, ప్రత్యామ్నాయం కూడా చూపలేదని, ఇళ్లు కూల్చివేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే కూడా పట్టించుకోవట్లేదని అన్నారు. కొంత కాలం క్రితం డ్రైనేజి పైపు పగిలి, మురికి నీరు ఇళ్లలోకి వస్తుంటే అధికారులు పట్టించుకోండా ఇళ్లను కూల్చివేస్తున్నారన్నారు. పొమ్మనకుండా పొగపెట్టిన చందంగా అధికారుల తీరు ఉందని పలువురు నాయకులు విమర్శించారు. తక్షణమే ఇళ్లు కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయం చూపాలని డిమాండ్ చేశారు. కలెక్టరేట్ వద్ద నిరసన అనంతరం నగర కమిషనర్ కీర్తి చేకూరిని కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా బాధితులకు న్యాయం చేస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు.

కుక్కలను దూరంగా తీసుకెళ్లాలి : కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

జూనోటిక్ వ్యాధులపై జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశం సోమవారం కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన కలెక్టరేట్‌లో నిర్వహించారు. పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కుక్కలలో బర్త్ కంట్రోల్ ఏజెన్సీస్ ద్వారా జరుగుతుందని, కానీ ఏజెన్సీలు ముందుకు రాక ప్రక్రియ ఆగిందని, కుక్కలను పట్టుకోవడం సమస్యాత్మకంగా మారిందన్నారు. ప్రతి రోజు కుక్కకాటు కేసులు నమోదు అవుతూనే ఉన్నాయన్నారు. జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ యానిమల్ బర్త్ కంట్రోల్ ఏజెన్సీల ద్వారా వీధి కుక్కలను మానవ సంచారానికి దూరంగా తీసుకొని వెళ్లే కార్యక్రంపై క్రొత్త కమిటీలను ఏర్పాటుచేసి, కార్యాచరణ రూపొందించాలని, దీనికి జిల్లా పంచాయతీ అధికారి బాధ్యత తీసుకోవాలన్నారు.జిఎంసి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పూర్ణమ్మ మాట్లాడుతూ కుక్క కరవక ముందు 3 డోసులు, కరిచినాక 4 డోసులు వాక్సిన్ వేయడం జరుగుతుందని తెలిపారు. డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఎ.శ్రావణ్ బాబు మాట్లాడుతూ జిల్లాలో మే-23 నుండి జులై-23 వరకు నమోదైన కేసుల వివరాలు తెలియజేస్తూ, పట్టణాలలో ఎక్కువ కేసులు నమోదవుతున్నాయన్నారు. సమావేశంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఏ.కిరణ్ కుమార్ పాల్గొన్నారు.



ఇంటర్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలివ్వాలి : ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి - మంగళగిరి

నూతన విద్యాసంవత్సరంలో, నూతన తరగతులలో అడుగుపెట్టిన విద్యార్థులను విద్యా సంస్థలకు ఆహ్వానం పలుకుతూ ఎస్ఎఫ్ఐ సోమవారం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు యం. బాలాజి మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరం అనేక సమస్యల మధ్య ప్రారంభమైందని అన్నారు. విద్యాసంవత్సరం ప్రారంభంకాగానే ఇంటర్ చదివే పేద విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా ఇచ్చే పాఠ్య పుస్తకాలను ఇకనుండి ఇవ్వబోమని చెప్పడమంటే పేద విద్యర్థులను చదువు నుండి చెప్పకుండానే దూరం చేస్తోందని విమర్శించారు. ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఉచితంగా ఇవ్వాలని, మధ్యాహ్న భోజన పథకం ఇంటర్ విద్యర్థులకు కొనసాగించాలని, విద్యా సంస్థలలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ అస్పష్టమైన విధానాల వలనే ప్రభుత్వ విద్యాసంస్థలలో గణనీయంగా అడ్మీషన్లు తగ్గాయని అన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలను కాపాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని, ఆదిశగా చర్యలు చేపట్టాలని కోరారు. విద్యరంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటాలను కొనసాగిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పి.మున్నా, వీరేంద్రా పాల్గొన్నారు.



ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలుతో భానుమతి, డాక్టర్ పవని ప్రియాంక

నరసరావుపేట ఎంపీని కలిసిని రెడ్‌క్రాస్ బృందం

ప్రజాశక్తి-తెనాలి:

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెనాలి శాఖ బృందం నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలును ఆయన క్యాంపు కార్యాలయంలో సోమవారం కలిశారు. రెడ్ క్రాస్ సొసైటీ తరపున నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు, ఉచిత వైద్య, రక్తదాన శిభిరాల వివరాలను ఆయనకు వివరించారు. రెడ్ క్రాస్ సంస్థ, స్థానిక వైద్య బృందంతో కలిసి నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు సహకారం అందించాల్సిందిగా ఎంపిని కోరినట్లు రెడ్ క్రాస్ అధ్యక్షురాలు ముమ్మనేని భానుమతి తెలిపారు. కార్యక్రమంలో మేనేజింగ్ కమిటీ సభ్యులు, హ్యాపి హాస్పిటల్ అధినేత డాక్టర్ పవని ప్రియాంక, కోశాధికారి నాళం శ్రీమన్నారాయణ, డిఎఫ్ఓ షేక్ జాని రసూల్ పాల్గొన్నారు.



ఎంఇఒ-1ను సత్కరించిన ఉపాధ్యాయ సంఘాలు

ప్రజాశక్తి - అచ్చంపేట

ఫ్యాప్టో అచ్చంపేట ఆధ్వర్యంలో మండల విద్యా శాఖాధికారి 1 (ఎఫ్ఎసి) మేడ శ్రీనివాసరావుని ఉపా ధ్యాయ సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు అనం తరం శ్రీనివాసరావును శాలువా,పూల మాలలతో ఘనంగా సత్కరించారు. ఎస్టీయు అచ్చంపేట అధ్య క్షులు జి.గంగయ్య ప్రధాన కార్యదర్శి వి.వీరవాసు , రాష్ట్ర ఇన్ ఛార్జి దేవరాజు, యుటిఎఫ్ నాయకులు సౌరెడ్డి, ఎం.శ్రీని వాసరావు, ఎ.వెంక టేశ్వర్లు, పిఆర్‌టియు పల్నాడు ఇన్‌ఛార్జి బి.వాసుబాబు, ఎపిటిఎఫ్ ఇన్‌ఛార్జి రాంబాబు పాల్గొన్నారు.



ఓటరు జాబితా ఇంటింటి సర్వేపై సమావేశం

ప్రజాశక్తి - పెదకూరపాడు

ఓటర్ లిస్టు పై ఇంటింటి వెళ్లి సర్వే చేయడంపై సోమవారం సమావేశం నిర్వహించారు. పెదకూరపాడు తహశీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీలతో జరిగింది. చనిపోయిన వారి ఓట్ల నైనా తొలగించాలని పార్టీల నాయ కులు కోరారు. సమావేశంలో పెదకూరపాడు తహశీల్దార్ క్షమారాణి, అచ్చంపేట తహశీల్దార్ పద్మాదేవి, అమరావతి తహశీల్దారు విజయశ్రీ, వైసిపి, టిడిపి, సిపిఎం, జనసేన, ఇతర పార్టీల నాయకులు పాల్గొన్నారు.



24న రాష్ట్ర స్థాయి రంగస్థల, పౌరాణిక పద్య పోటీలు

ప్రజాశక్తి - వినుకొండ

మహాకవి, కవికోకిల గుర్రం జాషువా 52వ వర్ధంతి కార్యక్రమాన్ని జాషువా సాంస్కృతిక సమాఖ్య సౌజన్యంతో జీవనజ్యోతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీన స్థానిక జాషువా కళా ప్రాంగణంలో ఘనంగా నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్షుడు మందా వెంకట్రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా కోరుతూ గురజాల ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ జంగా కృష్ణమూర్తిని ఆయన కలిశారు. ఎమ్మెల్సీని ఆయన స్వగహంలో కలిసిన ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ ఈ పోటీల్లో తెలుగు రాష్ట్రాల్లోని కళా కారులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి సురభి, దేవ సహాయం, నెల్లూరుకు చెందిన ప్రజా జ్యోతి చైతన్య, కళా వేదిక చైర్మన్ కె.రమణ, కె.సాగర్ బాబు పాల్గొన్నారు.

ఎండ్రాయిలో 'జగనన్న సురక్ష'

ప్రజాశక్తి-అమరావతి

అమరావతి మండల పరిధి ఎండ్రాయి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంతో సులువుగా ఈ వివిధ రకాల ధ్రువపత్రాలు అందుతుండడంతో ప్రజలు లబ్ధిదారులు సం తోషం వ్యక్తం చేస్తున్నారని సచివాలయాల కన్వీనర్ నాయుడు రాంబాబు తెలిపారు ఎండ్రాయి సచివాలయంలో జగనన్న సురక్ష సదస్సు సోమవారం నిర్వహించారు.

టిడిపి నేతలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

ఎస్‌పికి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఫిర్యాదు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా.



ప్రశాంత పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో కావాలని అలజడులు సృష్టిస్తున్న టిడిపి నేతలు డాక్టర్ చదలవాడ అరవిందబాబు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి చల్లా సుబ్బారావు, కడియాల రమేష్ మరియు అనుచరులు పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సోమవారం ఎస్పీ వై రవిశంకర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆదివారం కోటప్పకొండ రోడ్డులోని అమరావతి హోమ్స్‌లో కావాలనే అలజడి సృష్టించారని మండిపడ్డారు. అరాచకాలను ప్రశ్నించిన వైసీపీ వారి పై విచక్షణ రహితంగా దాడి చేసి గాయపరిచిన వారిని గుర్తించి వెంటనే వారి చట్టపరమైన చర్యలు తీసుకో వాలన్నారు. జడా శ్రీనివాసరావు అనే వ్యక్తి ఒక స్కీమ్ పెట్టీ కొంత మంది వద్ద డబ్బులు వసూలు చేశాడని ఇటీవలే గుండె ఆపరేషన్ కూడా చేయించుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం కొద్ది రోజుల తరువాత అతని ఆరోగ్యం బాగా లేక లండన్‌లో ఉంటున్న అతని కుమారుడు వద్దకు వెళ్ళాడన్నారు. అదే ఇంటి పక్కన ఉంటున్న రౌడీ షీటర్ చల్లా సుబ్బారావు అనే వ్యక్తి స్కీమ్‌లో రూ 2 లక్షలు అతను కూడా కట్టాడని తన డబ్బు తనకి ఇచ్చి ఇంటిని స్వాధీనం చేసుకోవాలని సుబ్బారావు చెప్పటంతో జడా శ్రీనివాసరావు ఇంటికి తాళం వేసి వెళ్ళిపోయారన్నారు. జడా భార్గవ్ తనకు రూ 40 లక్షలకు అమ్మినట్లు నకిలీ దస్తావేజులు సష్టించారన్నారు. జడా శ్రీనివాసరావు బాధితులు అందరికి సమ న్యాయం చేయాలని ఇంటిని పోలీసులు రెవిన్యూ అధికారుల పర్యవేక్షణ లో ఉంచి విక్రయించి డబ్బును బాధితులకు ఇవ్వాలని ఎసీ తో పాటు జిల్లా కలెక్టర్‌ను ఎమ్మెల్యే కోరారు. నరసరావుపేటలో ఆదివారం టిడిపి వైసిపి వర్గీల మధ్య జరిగిన ఘర్షణ నేపథ్యంలో నరసరావుపేట లో 144 సెక్షన్ అమలు చేశారు.టిడిపి వైసిపి పార్టీ కార్యాలయాల వద్ద పోలీసులు బందోబస్తు చేపట్టారు.

ఐపి పెట్టినవాళ్లకు ఎమ్మెల్యే అండ : టిడిపి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా



మాట్లాడుతున్న టిడిపి నేత అరవిందబాబు

నరసరావుపేటలో ఆదివారం వైసిపి దాడుల ఘటన పై మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, టిడిపి నరసరావుపేట నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ చదరవాడ అరవిందబాబు ఆధ్వర్యంలో టిడిపి నేతలు సోమవారం, జిల్లా ఎస్పీ కార్యాలయంలో పల్నాడు జిల్లా ఎస్పీ వై రవిశంకర్ రెడ్డికి, స్పందనలో ఫిర్యాదు చేశారు. ొద్దిపాటి ఘర్షణ జరుగుతుందని చల్లా సుబ్బారావు ఇంటి పై వైసీపీ వర్గీయులు దాడి చేశారని తెలిసిన నేపథ్యంలో తమ అనుచరులతో అక్కడికి వెళ్లానని సమస్యల పట్ల సానుకూలంగా మాట్లాడుతున్న తమ వైసిపి వర్గీయులు దురుసుగా వ్యవహరించారని ఈ నేపథ్యంలో ప్రతిఘటించాల్సి వచ్చిందని డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఎస్పీకి వివరించారు. మాజీమంత్రి పుల్లారావు మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఘటన స్థలానికి వెళ్లి ప్రత్యక్షంగా దాడిని ప్రోత్సహించడం ఎమ్మెల్యే స్థాయి వ్యక్తికి తగదన్నారు. గేటెడ్ కమ్యూనిటీలోని అందరూ వ్యాపారికి అప్పులిచ్చారని అధికార పార్టీ సహకారంతోనే వ్యాపారి పారిపోయాడని ఎద్దేవా చేశారు. దాడిలో పాల్గొన్న వైసిపి వర్గీయులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంత్రి రజిని ఒత్తిడితో కనపర్రులో దివ్యాంగుడి ఇంటిని స్వాధీనం చేసుకున్నారన్నారు. పథకం ప్రకారమే ఎమ్మెల్యే దాడులు చేయించారని టిడిపి నాయకులు చదలవాడ అరవిందబాబు ఆరోపించారు. ఐపి పెట్టిన వ్యాపారి వద్ద నుండి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి రూ 1 కోటి తీసుకున్నాడని, ఎమ్మెల్యేతో పాటు కిరాయి గుండాలు ఘటనా స్థలానికి వచ్చారని, దాడికి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, రూరల్ సిఐ భక్తవత్సల రెడ్డి బాధ్యత వహించాలన్నారు.

ప్రజలకు నాణ్యమైన సేవలతో మన్ననలు

వినియోగదారులకు నాణ్యమైన సేవలందించే అంశంపై జేసీ సమీక్ష

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా



సమీక్ష సమావేశంలో జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

జిల్లాలో ప్రజలకు నాణ్యమైన సేవలను అందించడం ద్వారా అందరి మన్ననలు పొందాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. కలెక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ చాంబర్‌లో వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించే అంశంపై జిల్లా జాయింట్ కలెక్టర్ సోమవారం తొలిసారిగా జిల్లా నోడల్ అధికారి హోదాలో ఆయా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పల్నాడు జిల్లాలో ప్రజలకు అందిస్తున్న సేవలను శాఖల వారీగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు నాణ్యమైన సేవలందించే విషయంలో అధికారులంతా తప్పనిసరిగా నిబంధనలను పాటిస్తూ సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతినెలా విని యోగదారులకు, వ్యాపారులకు, సేవలందించే అధికారులు అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. వినియోగదారుల నుంచి ఎటువంటి ఫిర్యాదులు వచ్చినా తక్షణమే స్పందించి విచారణ చేపట్టి నివేదికలు అందజేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, వినియోగదారులలో చైతన్యం వచ్చేలా చేయాలని, అందుకు అధికారులు పాటిం చాల్సిన నిబంధనలను, బాధ్యతల గురించి ఆయన చర్చించారు. ప్రధానంగా వినియోగదారులకు జరుగుతున్న మోసాలలో తూనికలు - కొలతలు, నిత్యావసర సరుకులు అమ్మకం, ఆహార భద్రత విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌరసరఫరాలు, ఎపిఎస్ఆర్టీసీ కేంద్రాలు, ఔషధ నియంత్రణ, విద్యాశాఖ, విద్యుత్తు, మున్సిపల్ శాఖ, గ్యాస్, పెట్రోల్ బంకులు, హోటళ్లు తదితర అంశాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సమావేశంలో డీఎస్ఓ పద్మశ్రీ, డీఈవో కె. శామ్యూల్, ఆహార భద్రతాది కారి లక్ష్మీనారాయణ, తూనికలు కొలతల శాఖ అధికారి అల్లూరయ్య, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సేల్స్ అధికారి అశోక్, ఏపీఎస్ఆర్టీసీ డి పి టి ఓ శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ ఎస్. ఈ శ్రీనివాసరావు, ఎఎన్ఒ బాషా పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ రైతులకు ప్రశంసలు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా



రైతులను అభినందించి మాట్లాడుతున్న కలెక్టర్

ప్రకృతి వ్యవసాయ విధానంలో పలు పంటలు పండిస్తున్న రైతులకు కలెక్టర్ శివ శంకర్ లోతేటి ప్రశంసలు కురిపించారు. కలెక్టరేట్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్పందన హాల్‌లో ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించిన పలు రకాల ఆహార ఉత్పత్తులు, కూరగాయలను ప్రదర్శనగా ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనలు పలు రకాల సేంద్రీయ ఉత్పత్తులను అధికారులను ప్రజలను ఆకర్షించాయి. వినుకొండ డివిజన్, గురజాల డివిజన్‌కు చెందిన బండారు వెంకటేశ్వర్లు, దేవరకొండ బ్రహ్మానంద రెడ్డి వరి, మిరప, ఆకుకూరలు, పండించిన రైతులు అనేక రకాలైన ఉత్పత్తులను కలెక్టరేట్ కార్యాలయంలో మార్కెట్ లో ఆరోగ్య పరమైన, ప్రకృతి సిద్ధమైన పంట ఉత్పత్తులను అందుబాటులో ఉంచారు. జిల్లా రెవెన్యూ అధికారి వినాయ కం, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్ మెన్ సాయి మార్కొండారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి ఐ. మురళి, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె.అమలకుమారి పాల్గొన్నారు.

వ్యవసాయ అభివృద్ధి పథకాలపై అవగాహన

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్



పంటసాగుదారుల చట్టం ద్వారా రైతులకు, కౌలు రైతులకు పంట రుణాలు, రైతు భరోసా, ప్రభుత్వ పథకాలు అందించేందుకు సీసీఆర్సీలు ప్రభుత్వం మంజూరు చేయడం జరుగుతుందని సత్తెనపల్లి మండల వెలుగు ఏపిఎం సికా కృపావేణి అన్నారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ రైతులకు వ్యవసాయ అభివృద్ధి పథకాలపై అవగాహన సదస్సును సత్తెనపల్లి మండల వెలుగు కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సదస్సుకి డిబిఆర్సి ఏరియా కోఆర్డినేటర్ మేడే వెంకటరమణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డిబిఆర్సి గుంటూరు ,పల్నాడు జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప మాట్లాడుతూ ఎస్సీ రైతులు ప్రకతి వ్యవసాయం చేస్తున్న వారికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా పదివేల రూపాయలు సబ్సిడీకి అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ప్రకృతి వ్యవసాయం వైపు మరల్చే నిమిత్తం టార్పాలిన్ పట్టాలు, డ్రమ్ములు, విత్తనాలు పూర్తి సబ్సిడీతో ఇవ్వనున్నట్లు చెప్పారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఎస్సీ రైతులు దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సత్తెనపల్లి మండల సమాఖ్య అధ్యక్షురాలు శివమ్మ పాల్గొన్నారు.

ఇఎన్‌టి విభాగానికి మైక్రోస్కోప్ పరికరం

ప్రారంభించిన డాక్టర్ కిరణ్ కుమార్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలోని ఈఎన్‌టి విభాగంకు రూ.20 లక్షలతో మైక్రో స్కోప్ పరికరం కొనుగోలు చేసి ప్రభుత్వం అందించింది. సోమవారం ఈ యన్ టి ఒ టి లో ఏర్పాటు చేసిన మైక్రో స్కోప్ పరికరాన్ని సూపరింటెండెంట్ డాక్టర్ వై.కిరణ్‌కుమార్ ప్రారంభించారు. అనంతరం డాక్టర్ కిరణ్ కుమార్ మీడియా తో మాట్లాడుతూ ఏ పి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని ప్రత్యేక చొరవ తో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన మైక్రో స్కోప్ మిషన్ ను ఆసుపత్రి కి మంజూరు చేయించారని చెప్పారు. చెవి ఆపరేషన్ చేసేందుకు ఈ మిషన్ ఎంతో ఉపయోగ పడుతుంది. ఈ మిషన్ ద్వారా కాక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్లు తో పాటు వివిధ రకాల ఆపరేషన్ లు చేయవచ్చని ఆయన చెప్పారు.

భోజనశాలలో పరిశీలన

ప్రభుత్వ ఆసుపత్రిలో భోజనశాలను సూపరింటెండెంట్ డాక్టర్ వై.కిరణ్‌కుమార్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆహారపదార్ధాలను,పరిశు భ్రతలను ఆయన పరిశీలించారు.రోగుల తో కల్సి భోజనాన్ని రుచి చూశారు. సుపరింటెండెంట్ వెంట సివిల్ సర్జన్ ఆర్ యం ఒ డాక్టర్ సతీష్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ గుంటక రమాదేవి ఉన్నారు.

27న విజయవాడలో ప్రదర్శన

ఎపిఎస్ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయీస్

ప్రజాశక్తి-మంగళగిరి

ఎపిఎస్ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 27వ తేదీన విజయవాడలో ప్రదర్శన జరుగుతుందని ఈ ప్రదర్శనలో మంగళగిరి ప్రాంత రిటైర్డ్ ఆర్టిసి ఎంప్లాయిస్ పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఏపీఎస్ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.గంగాధరరావు అన్నారు. సోమవారం మంగళగిరి సీఐటీయూ కార్యాలయంలో మంగళగిరి ప్రాంత ఆర్టీసీ రిటైర్డ్ అసోసియేషన్ విస్తత సమావేశం గోపిరెడ్డి అధ్యక్షతన జరిగింది. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మంగళగిరి ప్రాంత రిటైర్డ్ ఆర్టీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులుగా గోపిరెడ్డి, కార్యదర్శిగా ఏ రామలింగేశ్వర రావు, సభ్యులుగా మూర్తి, ఎంఎపిఎన్ స్వామి, సూర్య చంద్రరావులను ఎన్నుకున్నారు.

బిజెపి ప్రభుత్వ వినాశకర విధానాలు


మాట్లాడుతున్న సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

గత తొమ్మిదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాల వలన ప్రజలపై అప్పుల భారం పెరిగిందని, మతోన్మాద విధానాల వల్ల మత ఘర్షణలు జరుగుతున్నాయని, ఈ వినాశనకర విధానాల్ని రానున్న కాలంలో తిప్పి కొట్టాలని సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు కోరారు. కాజలో జరిగిన సిపిఎం గ్రామ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి సిపిఎం నాయకులు ఆళ్ల సాంబిరెడ్డి అధ్యక్షత వహించారు. రాఘవులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఆర్థికంగా దేశాన్ని అప్పులు పాలు చేస్తున్నదని పన్నుల ద్వారా వసూలైన సంపదనంతా కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతోందని,ప్రైవేటీకరణ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కూడా కారు చౌకగా పెట్టుబడిదారులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ఉమ్మడి పౌర స్మృతి పేరుతో మైనారిటీల హక్కులను కాలరాసే విధంగా రాజ్యాంగ లౌకిక రాజ్యాంగ లౌకిక విధానాల్ని తుంగలో తొక్కు తున్నారని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి ఉద్యమాలు ఉధృతంగా చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా సిపిఎం కమిటీ సభ్యురాలు బి. కోటేశ్వరీ, సీనియర్ నాయకులు ఈదా నాగేంద్ర రెడ్డి, డివైఎఫ్ఐ నాయకులు ఎస్. గణేష్ పాల్గొన్నారు.

శ్మశాన స్థలం కేటాయించాలని వినతి

ప్రజాశక్తి - మంగళగిరి

పట్నంలో ఎస్సీ మాస్తిన్ కులానికి స్మశాన స్థలం కేటాయించాలని కోరుతూ సోమవారం మంగళగిరి తహశీల్దార్ కార్యాలయంలో మాస్తిన్ సంఘం ఆధ్వర్యంలో డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కే దుర్గారావు, ఇ.నరసింహారావు, డి రాజు, ఎన్ సాంబయ్య, ఎస్ చంద్రరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పోలేరమ్మ గుడి వద్ద ఉన్న నగరపాలక సంస్థకు చెందిన మూర్తి ప్రైమరీ స్కూల్ లో సోమవారం స్థానిక మాజేటి పార్థసారథి, పార్వతి దంపతుల ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు స్కూల్లో ఉన్న 106 మంది విద్యార్థులకు పదివేల రూపాయలు విలువైన నోట్ పుస్తకాలు, పలకలు, బలపాలు పంపిణీ చేశారు. ప్రతి ఏడాది పేద విద్యార్థులకు, పేదలకు కొన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని వారు చెప్పారు.

అనారోగ్య బాధితులకు ఆర్థిక సాయం



ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎం.టి.ఎం.సి పరిధిలోని వడ్డేశ్వరం గ్రామానికి చెందిన సువార్తమ్మ, బురదగుంట మునిరాజు, షేక్ మహమ్మద్ అనే ముగ్గురు అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్నారు. ఈ విషయం తెలుసు కున్న మంగళగిరి శాసనసభ్యులు ఆళ్ల రామకృష్ణారెడ్డి సోమవారం గ్రామ నాయకులు ద్వారా ఒక్కొక్కరికి పది వేలు చొప్పున బాధితులకు అందజేశారు. కార్య క్రమం లో వైసిపి తాడేపల్లి మండల నాయకులు కె. రాఘవ రావు, లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం బోర్డు మెంబర్ జి.శ్రీనివాసరావు, గుడిసె రాజు, వడ్డే శ్వరం రవి, సిహెచ్ కరుణాకర్, బి.ఇశ్రాయేలు, జిన్నా పాల్గొన్నారు.

అమర్నాథ్ గౌడ్‌కు ఘన నివాళి



ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

హత్యకు గురైన బాపట్ల జిల్లాకు చెందిన అమర్నాథ్ గౌడ్ కు తెలుగుదేశం తాడేపల్లి మండల శ్రేణులు నివాళులర్పించారు. ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి టిడిపి తాడేపల్లి మండల కార్యాలయంలో సోమవారం అమర్నాథ్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి తాడేపల్లి మండల అధ్యక్షులు ఎ. సుబ్బారావు, టిడిపి తాడేపల్లి మండల కార్యదర్శి కె.శేషు, మంగళగిరి నియో జకవర్గం బీసీ సెల్ కార్యదర్శి డి.శ్రీనివాసరావు, తాడేపల్లి మండల బీసీ సెల్ అధ్యక్షులు సిహెచ్ సురేష్, బీసీ సెల్ తాడేపల్లి మండల కార్యాలయ నిర్వహణ పి.శ్రీనివాసరావు, తాడేపల్లి మండల తెలుగు రైతు కార్యదర్శి ఎన్. నాగే శ్వరరావు, బీసీ సెల్ కుంచనపల్లి అధ్యక్షులు జి. హనుమంతరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మంగళగిరి: అమర్నాథ్ గౌడ్ కుటుంబాన్ని వైసీపీ ప్రభుత్వం ఆదుకుని న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం టిడిపి బీసీ సెల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్‌లో ఆందోళన చేశారు.

మొక్కలు నాటిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



ప్రజాశక్తి - మంగళగిరి: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, రాష్ట్ర ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి మాట్లాడుతూ అన్నారు. సోమవారం మంగళగిరి కొండపైన మొక్కలను నాటారు. మొక్కలు నాటేందుకు ప్రతి ఒక్కరు పూనుకోవాలని వారు చెప్పారు. కార్యక్రమంలో ఆలయ ఈవో ఎ. రామకోటిరెడ్డి, వైసిపి నాయకులు ఎం.మల్లేశ్వరరావు, ఎండి ఫిరోజ్, ఎం.సుధారాణి, ఎస్.సునీత పాల్గొన్నారు.

ఆచార్యులు రవిశేఖర్‌కు నివాళి

ప్రజాశక్తి - ఏఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్, రాజనీతి శాస్త్ర విభాగ సీనియర్ ఆచార్యులు, విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం. రవి శేఖర్ అకాల మృతిపై ఉపకులపతి ఆచార్య పి .రాజ శేఖర్ సంతాపం వ్యక్తం చేశారు. నివాళులర్పించారు. రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి. కరుణ విశ్వవిద్యాలయ వివిధ కళాశాలల ప్రిన్సి పాల్స్, విశ్వవిద్యా లయ ఆచార్యులు శ్రద్ధాంజలి ఘటించారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య స్వరూపరాణి, ఆచార్యులు తమకు రవి శేఖర్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. నూట ప్రెసిడెంట్ ఆచార్య బి.నాగరాజు సంతాప సభకు అధ్యక్షత వహించారు.

భూమి సెల్ డిడ్ డాక్యుమెంట్ పోయినవి

పల్నాడు జిల్లా, అమరావతి మండలం, అమరావతి గ్రామంనకు చెందిన నిమ్మా.విజయ సాగర్ బాబు తండ్రి వెంకటేశ్వర్లు నా య్నెక్క భూమి సేల్ డీడ్ డాక్యుమెంటు అమరావతి గ్రామ సర్వే నెం.219/1C1 లో 1.50 సెంట్లు. నిమ్మా.రాజారత్నం భర్త వెంకటేశ్వర్లు, నిమ్మా.రామేశ్వరి భర్త విజయ సాగర్ బాబు అమరావతి గ్రామ సర్వేనెం. 219/1C1లో 2.70 సెంట్లు మరియు 219/1C3 లో 0.78 సెంట్లు/ అడపాల.శేషారత్నం భర్త నరసింహారావు 4-40/13 అసైన్మెంట్ నెంబర్. 633 అమరావతికి సంబంధించిన డాక్యుమెంట్లు నేను 11-05-2023 న అమరావతి జిరాక్సు కాపీల కోసం వస్తుండగా ఎక్కడో జారిపోయినవి. నేను తిరిగి వెనక్కి వెళ్ళి వెతకగా కన్పించలేదు. ఆప్రాంతంలో అందరిని అడిగాను, వాటి ఆచూకీ తెలియలేదు. డాక్యుమెంట్లు దొరికిన వారు ఈ కింది అడ్రస్ తెలియచేయగలరు.

నిమ్మా విజయ సాగర్ బాబు
అమరావతి గ్రామం మరియు మండలం
పల్నాడు జిల్లా.

మహారాజశ్రీ పిడుగురాళ్ళ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. నెం. 113/2022

బిట్వీన్ :
వల్లెపు గోవర్ధన్ ... వాది
వర్సెస్
వేముల కోటేశ్వరరావు ... ప్రతివాది

ప్రతివాది : వేముల కోటేశ్వరరావు, తండ్రి అంకాలు, హిందువు, 41 సంIIలు, వ్యాపారం, ఆర్/ఓ, డోర్ నెం.1-140, పిల్లుట్ల గ్రామం, మాచవరం మండలం, పల్నాడుజిల్లా.

పై నెంబరు దావాలో ప్రతివాదికి పై కోర్టువారి ద్వారా పంపిన దావా సమన్లు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు సబ్‌స్టిట్యూట్ ఉత్తర్వుల ప్రకారం ది. 25-8-2023వ తేదీ ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా వున్నచో తెలుపగలరు. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానం చేయబడును.

కావూరి జాలారావు,
వాది తరఫు న్యాయవాది,
పిడుగురాళ్ళ టౌన్, పల్నాడుజిల్లా.

మహారాజశ్రీ పిడుగురాళ్ళ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. నెం. 114/2022

బిట్వీన్ :
తురకా అంకమ్మరావు ... వాది
వర్సెస్
వేముల కోటేశ్వరరావు ... ప్రతివాది

ప్రతివాది : వేముల కోటేశ్వరరావు, తండ్రి అంకాలు, హిందువు, 41 సంIIలు, వ్యాపారం, ఆర్/ఓ, డోర్ నెం.1-140, పిల్లుట్ల గ్రామం, మాచవరం మండలం, పల్నాడుజిల్లా.

పై నెంబరు దావాలో ప్రతివాదికి పై కోర్టువారి ద్వారా పంపిన దావా సమన్లు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు సబ్‌స్టిట్యూట్ ఉత్తర్వుల ప్రకారం ది. 25-8-2023వ తేదీ ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా వున్నచో తెలుపగలరు. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానం చేయబడును.

కావూరి జాలారావు,
వాది తరఫు న్యాయవాది,
పిడుగురాళ్ళ టౌన్, పల్నాడుజిల్లా.

IN THE COURT OF PRL. SENIOR CIVIL JUDGE AT GUDIVADA
HMOP No. 19/2023

బిట్వీన్
పూదోట స్వప్న .... పిటీషనర్
మరియు
పూదోట బాల లక్ష్మణ్‌కుమార్ .... రెస్పాండెంట్

టు,
పూదోట బాల లక్ష్మణ్‌కుమార్, తండ్రి : పీటర్ రాజు, తురకపాలెం, ముప్పాళ్ళ మండలం, గుంటూరుజిల్లా.

పై నెంబరు పిటీషన్‌లో రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా సమన్లు పంపించినప్పటికీనూ, మీరు తీసుకొనక కాలయాప చేయుచున్నందున శ్రీ కోర్టువారు మీకు సబ్‌స్టిట్యూట్ సర్వీస్ ద్వారా పేపర్లో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారం మీరు ది. 4-8-2023న ఉదయం 10-30 గం.లకు పైన తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా గానీ, మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ హాజరయి మీ ఆక్షేపణలు తెలియజేసు కొనవలెను. లేనియెడల పరోక్షముగా విచారించి తీర్మానించబడునని యిందుమూలముగా తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది: 4-8-2023

ఇట్లు
యస్.రామబ్రహ్మం,
న్యాయవాది, గుడివాడ.

మహారాజశ్రీ నరసరావుపేట 13 వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు నందు. నరసరావుపేట.
AS 63/2013. IA 284/2022.

పిటిషనర్/ అప్పిలెంట్ :-
షేక్ నూర్జహాన్ మరియు ఇతరులు.
మరియు
రెస్పాండెంట్స్/ రెస్పాండెంట్స్..
పి.జమీలాబి మరియు ఇతరులు.

To,
R9) పఠాన్ కరిముల్లా S/o లాలూసాహెబ్ చిలకలూరిపేట.
R10) సయ్యద్ సమీమూన్ W/o మాబు సుభాని, ఫిరంగిపురం.
R11) పఠాన్ ఖాసీం S/o లాలూ సాహెబ్ వినుకొండ.
R12) సయ్యద్ మున్ని W/o కరీమ్ పిడుగురాళ్ల.
R13) షేక్ జానీ బేగం W/o సుభాని పిడుగురాళ్ల.

పై నెంబర్ అప్పీలు లో సదరు అప్పీలును రెస్టోర్ చేయమని పిటిషన్ దాఖలు చేయడంలో జరిగిన ఆలస్యమునకు క్షమించమని పిటిషన్ దాఖలు చేయగా సదరు పిటిషన్ లో మీరు నోటీసులు తీసుకునందున చివరిసారిగా పేపర్ ప్రకటన ద్వారా నోటీసులు పంపించమని సదరుపై కోర్టు వారు ఆర్డర్ వేసి ఉన్నారు. కావున మీరు 20-07-2023 వ తేదీ ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలంగా మీకు తెలియపరచడమైనది.

వాయిదా 20-07-2023.

శ్రీగిరిరాజు అయ్యప్పరాజు..బీకాం,బియల్
అప్పిలెంట్ తరపు/ న్యాయవాది,
ప్రకాష్ నగర్, శారద నిలయం, నరసరావుపేట.
సెల్ 9849381323.

IN THE COURT OF THE 1ST ADDL. JUNIOR CIVIL JUDGE :: TENALI
E.P. NO. 73/2020 IN O.S. NO. 370/2019

Between :
Sonti Sankara Rao .... D.Hr.
And
Yenumula Veeraiah ... J.Dr.

వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై నెంబరు ఇ.సి. బాపతు డి.హెచ్.ఆర్.బాకీ వసూలు నిమిత్తం ఈ దిగువన పేర్కొనబడిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని ది.19-8-2023వ తేదీన ఉదయం 10-30 గం.లకు పై శ్రీ కోర్టువారి ఆవరణ నందు బహిరంగ వేలము చేయబడును. ఆసక్తి గలవారు వేలము నందు పాల్గొనవచ్చును. వేలము షరతులు, వేలము సమయము నందు తెలియపరచబడును.

వేలము చేయు ఆస్తి వివరము

Guntur District - Duggirala Sub District - Perakalapudi village - D.No. 16-7A-Ac. 2-75 cents out of which an extent Ac.0-65 cents.of wet land bounded by:
East : Circar's Property
South : Vuyyuru Satish Babu's Property
West : Nallagorla Srinivasa Rao and others property
North : Danaboina Sarveswara Rao's Property
within these boundaries an extent of Ac. 0-65 cents of wet land.
D.Hr. Value... Rs.1,50,000/0
Ameena Value ... Rs.13,00,000/-
Further hearing Date ;;; 25-8-2023
Tenali
Dt : 17-7-2023

దిండు శ్రీనివాస్, B.Com, B.L.,
డిహెచ్ఆర్ తరఫు న్యాయవాది,
తెనాలి.

మహారాజశ్రీ పొన్నూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం. 8/2023

కెనరాబ్యాంకు (పూర్వం సిండికేట్ బ్యాంక్), పొన్నూరు బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్, పొన్నూరు పట్టణం, గుంటూరుజిల్లా ...వాది
ఎదిరి
1) జ్ఞానమయి ఏజెన్సీస్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ ప్రొప్రయిటర్ దేవతి వెంకట రమేష్.
2) మాజేటి శంకరరావు
3) పులిపాక వెంకట సత్య సాయి వరప్రసాద్ .... ప్రతివాదులు

టు
1వ ప్రతివాది :-
జ్ఞానమయి ఏజెన్సీస్, పొన్నూరు, రిప్రజెంటెడ్ బై ఇట్స్ ప్రొప్రయిటర్ దేవతి వెంకటరమేష్, డోర్ నెం. 16-21-16, పోటూరువారి వీధి, కట్టా సూర్యప్రకాశరావు పార్కు సెంటర్, బైపాస్‌రోడ్డు, షరాఫ్ బజార్, పొన్నూరు పట్టణం, గుంటూరుజిల్లా.

పై నెంబరు గల దావాలో వాది, ప్రతివాదుల నుండి లోను బాకీ వసూలు నిమిత్తమై దావా దాఖలు చేయగా సదరు దావాలో వాది, ప్రతివాదులకు గాను శ్రీ కోర్టువారి ద్వారా నోటీసులు పంపినను 1వ ప్రతివాది గ్రామంలో వుండి కూడా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున సదరు 1వ ప్రతివాదిపై శ్రీ కోర్టువారు సబ్‌స్టిట్యూట్ సర్వీసెస్ / పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయమని ది.19-7-2023కి వాయిదా వేసినారు. ఆ రోజు ఉదయం 10-30 గం.లకు పై కోరుట్వారి ఎదుట మీరు స్వయంగా గానీ, లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేనిచో శ్రీ కోర్టువారు మీ పరోక్షంలో తీర్మానించబడును.

వాయిదాతేది: 19-7-2023

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

పొన్నూరు
తేది:15-7-2023

దేవరపల్లి కోటేశ్వరరావు, బి.ఎ., ఎల్ఎల్‌బి.,
అడ్వకేట్, పొన్నూరు.
సెల్ : 9347073492

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్టు టెండరు నోటీసు

ఆర్.ఓ.సి.నెం.1213/2023/ఇ1 **ది. 17-07-2023**
నిట్ నెం.28/జే.టి.ఓ./2023-24

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ - సాధారణ నిధుల క్రింద మొత్తము 08 పనులకు ఈ దిగువ ఉదహరించిన తేదీల యందు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండరు పిలువబడినది.

మొత్తము పనులు : 08 నెం.లు **అంచనా వ్యయము : రూ.64.07 లక్షలు**
పని నెం.: 01 నుండి 08 లకు :

1. టెండరు షెడ్యూల్ డౌన్ లోడ్ కొరకు నిర్ణయించిన ప్రారంభతేది : ది.18-07-2023 ఉదయం గం.11.00 ని.ల నుండి
2. టెండరు షెడ్యూల్ డౌన్ లోడ్ కొరకు నిర్ణయించిన చివరితేది : ది.21-07-2023 ఉదయం గం.11.00 ని.ల వరకు
3. ప్రైస్ బిడ్ తెరచు తేది : ది.21-07-2023 మధ్యాహ్నం గం.02.00 ని.లకు

మిగతా వివరములకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ **http://www.apeprocurement.gov.in** చూడగలరు. మొబైల్ నెం. 9849907303

ఇట్లు
సం/- యు.శారదాదేవి, కమీషనర్,
మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ


విజ్ఞాన్స్ యూనివర్సిటీ విద్యార్థినికి పీహెచ్‌డీ

ప్రజాశక్తి-గుంటూరు

వడ్లమూడి, విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని అప్లైడ్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేథమెటిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ విభాగానికి చెందిన విద్యార్థిని గండికోట ధనలక్ష్మికి సోమవారం విజ్ఞాన్స్ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందించిందని వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ధనలక్ష్మి 'ఏ స్టడీ ఆన్ బింఘమ్ ప్లాస్టిక్ ఫ్లూయిడ్ ఫ్లో బిట్వీన్ టూ ప్యారలల్ ప్లేట్స్' అనే అంశంపై పరిశోధన చేసిందని తెలియజేశారు.ఈమెకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేథమెటిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.సుధామ్ శేఖర్ గైడ్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు. డాక్టరేట్ పొందిన గండికోట ధనలక్ష్మిని విజ్ఞాన్స్ వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు ఆయా విభాగాల డీన్లు అభినందించారు.



ధనలక్ష్మిని అభినందిస్తున్న వైస్ చైర్మన్ శ్రీకృష్ణదేవరాయులు



నవ్యను సన్మానిస్తున్న డి రమాదేవి

ఇంగ్లీషు మీడియం రాకతో మాతృభాషకు ప్రమాదం

ఎపి పిజిసెట్ స్టేట్ ఫస్ట్ ర్యాంకర్ నవ్యకు డి.రమాదేవి సన్మానం

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

తెలుగు ఏపీ పిజి సెట్‌లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన పెదనందిపాడుకు చెందిన కాకుమాను నవ్యాని శాలువా కప్పి ఘనంగా ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి సన్మానించారు. సోమవారం స్థానిక తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో కమిటీ సభ్యులు కాకుమాను నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన సభలో రమాదేవి మాట్లాడారు. ఇంగ్లీష్ మీడియం రాకతో మాతృభాష తెలుగుకు ప్రమాద ఏర్పడిందన్నారు. తెలుగు భాష సరిగా మాట్లాడలేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఒకపక్క ప్రభుత్వం, ప్రజలు ఇంగ్లీష్ భాష పట్ల మోజు పెంచుకుంటున్న ఈ సమయంలో తెలుగు భాషపై ఇష్టం పెంచుకొన్న నవ్య తెలుగు పీజీ సెట్ రాసి స్టేట్ ర్యాంక్ సాధించటం గొప్పవిషయమన్నారు. తెలుగు భాష పట్ల అభిమానం, గౌరవం ఉన్న నవ్యను సన్మానించడం తెలుగు భాషను గౌరవించడమేనన్నారు. మాతృభాషలో భావవ్యక్తీకరణ సులువుగా చేయవచ్చన్నారు. సన్మాన గ్రహీత నవ్య మాట్లాడుతూ తెలుగు అభివృద్ధికి డాక్టరేట్ చేయడమే తన లక్ష్యమన్నారు. నవ్యకి ఉన్నత చదువులకు ఏ రకమైన సహాయం అయిన విజ్ఞాన కేంద్రం ద్వారా సహాయపడతామని మాజీ ఎంపీపీ నర్రా బాలకష్ణ అన్నారు. విజ్ఞాన కేంద్రం ద్వారా ఈ ప్రాంతంలో ఉన్నటువంటి వెనుకబడిన సామాజిక తరగతుల పిల్లలకు కంప్యూటర్ కోచింగ్, వృత్తి విద్యా శిక్షణ, ట్యూషన్ ద్వారా సహాయపడటానికి ముందుంటామని తెలుగుదేశం సీనియర్ నాయకులు రావి శివరామకృష్ణయ్య , గుంటూరు ఛానల్ సాధన సమితి నాయకులు కుర్రా హరిబాబు అన్నారు . నవ్య తండ్రి కాకుమాను శ్రీనివాసరావుకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో విజ్ఞాన కేంద్రం నిర్మాణ కమిటీ సభ్యులు కొత్త వెంకట శివరావు, కాపు వెంకట సుబ్బారావు, జంపని రామారావు, చుక్కా యానాదులు, మద్దూరి రమణ, దేవరకొండశ్రీనివాసరావు, పి.భువనేశ్వరి, శేషగిరిరావు పాల్గొన్నారు.

కిట్స్‌లో ఇన్నోవేషన్ ఎక్స్‌పో

ప్రజాశక్తి-గుంటూరు

వింజనంపాడులోని కిట్స్ ఇంజినీరింగ్ కాలేజిలో సోమవారం ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ సాంకేతికతలో ఇన్నోవేషన్ ఎక్స్‌పో నిర్వహించారు. ఈ ఎక్స్‌పోలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విద్యార్థులు సుమారు వందకుపైగా ఆవిష్కరణలు ప్రదర్శించారు. ఈ ప్రదర్శనకు ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ జాయింట్ డైరెక్టర్ సింగమలై శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన విద్యార్థులకు పేటెంట్ ఆవశ్యకత, పేటెంట్ విధానానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారాన్ని వివరించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కోయ సుబ్బారావు ఆవిష్కరణల ప్రాధాన్యత తెలియజేశారు. వివిధ ఆవిష్కరణలకు ప్రభుత్వం అందిస్తున్న ఫండింగ్ స్కీమ్‌ల గురించి వివరించారు.సాంకేతికతలో ఆవిష్కరణల ప్రాధాన్యతను విద్యార్థుల పాత్రను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ కె.హరిబాబు, విద్యార్థులకు తెలియజేశారు. చైర్మన్ సుబ్బారావు, కార్యదర్శి కోయ శేఖర్ అతిథులను సన్మానించారు. ఈ ప్రదర్శనలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సమావేశానికి ఐటి విభాగాధిపతి డాక్టర్ ఎం.ఎస్.ఎస్.సాయి అధ్యక్షత వహించి విద్యార్థుల్ని అభినందించారు.



విద్యార్థులు రూపొందించిన ఆవిష్కరణలను పరిశీలిస్తున్న శ్రీధర్

ఆశా వర్కర్లపై నిర్బంధం అప్రజాస్వామికం

ప్రజాశక్తి-గుంటూరు

సమస్యల పరిష్కారానికి ఆశా వర్కర్లు జులై 18న రాష్ట్ర వ్యాప్తంగా 'ఛలో డిఎంఅండ్‌హెచ్‌ఒ ఆఫీసు' పిలుపు నేపథ్యంలో ప్రభుత్వం ఆశా వర్కర్లు, నాయకులపై ముందస్తు నిర్బంధం ప్రయోగించటం సరికాదని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.లక్ష్మీనారాయణ, వై.నేతాజి, జిల్లా కార్యదర్శి బి.లక్ష్మణరావు అన్నారు. సోమవారం పాతగుంటూరు సిఐటియు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమస్యలపై ప్రజాస్వామ్యయుతంగా ముందుగానే రాష్ట్ర, జిల్లా, స్థానిక అధికారులకు యూనియన్‌గా నోటీసులు ఇచ్చామని, కానీ ఎలాంటి స్పందన లేకపోగా, ఆందోళనను అణచివేసేందుకు ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఆశా వర్కర్లకు జులై 17 నుండి 25వ తేదీ వరకు ఎలాంటి అనుమతులు ఇవ్వవద్దని రాష్ట్ర అధికారులు ఉత్తర్వులు ఇవ్వటం ప్రభుత్వ నిర్బంధానికి నిదర్శమన్నారు. ఆశాలు సెలవులు, పనిగంటలు లేకుండా వెట్టి చాకిరి చేస్తున్నారని, వారికి సంబంధం లేని విధులు వారితో బలవంతంగా చేయిస్తున్నారన్నారు. 10వ తరగతి కూడా విద్యార్హత లేని ఆశ వర్కర్లతో ఆధునికమైన సెల్‌ఫోన్లలో ఆన్లైన్ వర్క్ చేయాలని, లేదంటే మీకు జీతాలు నిలుపుదల చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఫోన్లు కూడా పనిచేయట్లేదన్నారు. బలవంతంగా రిటైర్మెంట్ చేస్తున్నారని, రిటైర్మెంట్ బెన్ఫిట్స్ కూడా ఇవ్వట్లేదని తెలిపారు. మరోవైపు ఉద్యోగం సాకు చూపి గతంలో వారికిచ్చే వితంతు పెన్షన్, ఇతర ప్రభుత్వ పథకాలన్నింటినీ రద్దు చేశారని, వారి కుటుంబంలో ఇతర సభ్యులకు కూడా ఏ ప్రభుత్వ సంక్షేమ పథకం వర్తించకుండా నిబంధనలు విధించారన్నారు. నిత్యావసరాల ధరలు అనేక రెట్లు పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం ఇస్తున్న జీతం ఏమాత్రం సరిపోవట్లేదన్నారు. అధికారిక విధులకు కూడా టిఎ బిల్లులు ఇవ్వకుండా సొంత ఖర్చులు భరించాల్సి వస్తుందని, దీంతో ఒక్కొక్కరికి రెండు, మూడువేల రూపాయలు భారం పడుతుందన్నారు. ఈ నేపథ్యంలో ఏ.పి.ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆందోళనకు పిలుపునిచ్చిందన్నారు. ముందస్తు నోటీసు ఇచ్చిన యూనియన్‌తో చర్చలు జరపకపోగా, నిర్బంధానికి పూనుకోవటం అప్రజాస్వామికం అన్నారు. ఆశ వర్కర్లు ప్రభుత్వ బెదిరింపులకు వెరవకుండా పెద్ద ఎత్తున నిరసన తెలియజేయాలని, సిఐటియు వారికి అండగా ఉంటుందన్నారు.



మాట్లాడుతున్న వై నేతాజీ

సమస్యలను పరిష్కరించాలని ఆశాల వినతి

ప్రజాశక్తి - తెనాలి : ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని ఆశ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు ములక శివ సాంబి రెడ్డి డిమాండ్ చేశారు. కొల్లిపర మండలం మున్నంగిలో పిహెచిసి పరిధిలోని ఆశ వర్కర్లతో సోమవారం సమావేశమైన ఆయన వారి సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా సాంబి రెడ్డి మాట్లాడుతూ ఆశ వర్కర్లకు పని భారం తగ్గించాలన్నారు. ప్రతి ఒక్కరికి పది లక్షల విలువైన గ్రూప్ ఇన్సూరెన్స్ అమలు చేయాలని, క్యాజువల్ లీవులు, మెడికల్ లీవుల సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు మున్నంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారినణి డాక్టర్ ప్రియాంకకు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు ఎం జయప్రద, శేషారత్నం పాల్గొన్నారు.



మెడికల్ ఆఫీసర్ కు వినతి పత్రం ఇస్తున్న సాంబిరెడ్డి తదితరులు

20న రైతు సంఘాల జిల్లా సదస్సు



మాట్లాడుతున్న రైతు సంఘాల నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు

ఢిల్లీ రైతు ఉద్యమంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ ఈనెల 20న ఉదయం 10 గంటలకు గుంటూరు, బ్రాడీపేటలోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న జిల్లా సదస్సులో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రైతు సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం బ్రాడీపేటలోని పిఎల్‌రావు భవన్‌లో విలేకరుల సమావేశంలో ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్‌కుమార్, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి వేల్పూరి నరసింహారావు, తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు కళ్ళం రాజశేఖర్‌రెడ్డి, ఏఐకెఎస్ జిల్లా కార్యదర్శి పచ్చల శివాజీ, ఏఐకెఎఫ్ జిల్లా కార్యదర్శి కాల్వ శ్రీధర్‌రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు కె.కష్ణ, నాగేశ్వరరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు. ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా విద్యుత్ సవరణ బిల్లు కూడా విరమించుకుంటానని వాగ్దానం చేసి అమలు చేయలేదన్నారు. ఢిల్లీ పోరాటంలో మరణించిన 750 కుటుంబాలకు, లఖింపూరీకర్ సంఘటనలో మృతి చెందిన ఐదు కుటంబాలకు ఆర్థిక సాయం చేస్తామని, దీనికి కారణమైన కేంద్ర మంత్రిని స్పెండ్ చేస్తామని ఇచ్చిన వాగ్ధానాలూ నిలబెట్టుకోలేదని తెలిపారు. అదే విధంగా మద్దతు ధరలు చట్టం అమలు చేసి రైతులందరికీ న్యాయం చేస్తామని ఇచ్చిన హామీ కూడా అటకెక్కిందన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ మీటర్లు బిగించబోమని హామీ ఇచ్చి, ఇప్పుడు దొడ్డిదారిన విద్యుత్ భారాలు వేస్తున్నారని, వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో అఖిల భారత రైతు సంఘాల సమన్వయ సమితి పిలుపు మేరకు జరుగుతున్న ఈ సదస్సులో జాతీయ సమస్యలతోపాటు, గుంటూరు ఛానల్‌ను పొడిగించాలనే డిమాండ్‌తో జరుగుతున్న సదస్సులో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.



మాట్లాడుతున్న కంపెనీ ప్రతినిధి

హిందూ ఫార్మసీలో క్యాంపస్ డ్రైవ్

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అమరావతి రోడ్డులోని, హిందూ ఫార్మసీ కాలేజిలో సోమవారం దివీస్ లేబొరేటరీస్ వారు ట్రైనీ సూపర్‌వైజర్, అప్రెంటిస్ పోస్టులకు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. వివిధ కళాశాలల నుండి 50 మంది విద్యార్థులు హాజరు కాగా 21 మందిని ఎంపిక చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి.నాగభూషనం తెలియజేశారు. కార్యక్రమానికి దివీస్ లేబొరేటరీస్ హెచ్‌ఆర్‌డి ప్రతినిధులు కె.హరికృష్ణ, కె.శివనవీన్ పాల్గొని విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలో 21 మందిని ఎంపిక చేసి, వారికి దివీస్ లేబొరేటరీస్ మేనేజ్‌మెంట్ వారు నెల రోజులలో జాబ్ ఆఫర్ పంపనున్నట్లు హెచ్‌ఆర్‌డి ఎగ్జిక్యూటివ్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ట్రైనీ సూపర్‌వైజర్, అప్రెంటిస్‌లకు వార్షిక వేతనం రూ.2.4 లక్షల నుండి రూ.2.8 లక్షల వరకూ ఇస్తాయన్నారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవికుమార్, ఓఎస్‌డి డాక్టర్ పి.సీతారామయ్య, ప్లేస్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ డి.బ్రహ్మశ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో సెల్ఫీ దిగుతున్న రుహణి శర్మ,శ్రీధర్

వివిఐటిలో హర్ చాప్టర్ -1 చిత్రం యూనిట్ సందడి

ప్రజాశక్తి - తెనాలి

హర్ చాప్టర్ 1 చిత్రం యూనిట్ సోమవారం వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల నంబూరులో సందడి చేసింది. ఈనెల 21న చిత్రం విడుదల కానున్న నేపథ్యంలో ప్రచారం నిమిత్తం కళాశాలను సందర్శించారు. హారర్ మూవీలో చిలసౌ చిత్రం ద్వారా తెలుగు తెరకు పరిచయమైన రుహణి శర్మ ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. కళాశాలకు వచ్చిన బందం విద్యార్థులతో సందడి చేసింది. విద్యార్థులతో సెల్ఫీలకు ఫోజులిచ్చారు. డైరెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకుల ఆదరణ పొందుతుందని, ప్రతి సన్నివేశం ఉత్కంఠతతో సాగుతుందన్నారు. రోహిణి శర్మ మాట్లాడుతూ వాస్తవాలకు చేరువగా చిత్రం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వై మల్లికార్జున్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు